TELTEL/2021/81079

తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

శనివారం జూన్ 8,2024

## రేపే మోదీ పట్టాభిషేకం



2




సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శనివారం జూన్ 8,2024 పేజీలు :8 వెల :రూ 6/-

# పట్టభద్రుల ఎమ్మెల్సీ మల్లన్న కే



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్థి చింతపండు నవీన్‌కుమార్ (తీన్మార్ మల్లన్న) విజయం సాధించారు. ఎలిమినేషన్ ప్రక్రియలో భాగంగా భాజపా బలపరిచిన అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డికి వచ్చిన రెండో ప్రాధాన్య ఓట్ల లెక్కింపు ముగిసిన అనంతరం.. భారాస మద్దతిచ్చిన రాకేశ్‌రెడ్డి కంటే మల్లన్న 14 వేలకు పైగా ఓట్లతో ముందంజలో ఉండటంతో ఆయన గెలిచారు. శుక్రవారం అర్ధరాత్రి దాటాక రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన ఆయనకు గెలుపు ధ్రువీకరణ పత్రం అందించారు. మెజార్టీ పూర్తి వివరాలు శనివారం తెలియనున్నాయి.గత నాలుగుసార్లు భారాస అభ్యర్థులు విజయం సాధించిన ఈ స్థానంలో తాజాగా కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి గెలుపొందారు. మూడు రోజుల పాటు ఉత్కంఠగా సాగిన ఈ ప్రక్రియలో తొలి ప్రాధాన్య ఓట్ల లెక్కింపు నుంచి ఎలిమినేషన్ ప్రక్రియ వరకు మల్లన్నకు రాకేశ్‌రెడ్డి గట్టి పోటీ ఇచ్చారు. ఎలిమినేషన్ ప్రక్రియలో రాకేశ్‌రెడ్డి, మల్లన్న కంటే సుమారు 4 వేల వరకు ఎక్కువ ఓట్లు సాధించినా.. అప్పటికే మొదటి ప్రాధాన్యంలో మల్లన్నకు 18 వేల పైచిలుకు ఆధిక్యం దక్కింది. మల్లన్న గెలుపు ఖరారు కావడంతో కాంగ్రెస్ శ్రేణులు, ఆయన అనుచరులు నల్గొండలోని లెక్కింపు కేంద్రం బయట బాణసంచా కాల్చి సంతోషం వ్యక్తం చేశారు. మిగతా 2 పేజీలో

## ఊపందుకొంటున్న 'కాళేశ్వరం' మరమ్మతులు

**పనులకోసం మరిన్ని యంత్రాల సమీకరణ**

**పురోగతిని తెలుసుకున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో తాత్కాలిక మరమ్మతుల పనులు, ఇన్వెస్టిగేషన్స్ ఇప్పుడిప్పుడే ఊపందుకొంటున్నాయి. గ్రౌటింగ్, చెల్లాచెదురైన సీసీబ్లాక్‌ల పునరుద్ధరణ, సీపేజీని గుర్తించి అరికట్టడం, ఇసుక తొలగింపు, ఇన్వెస్టిగేషన్స్ ఇలా అనేక పనులు చేయాలని నేషనల్ డ్యాం సేఫ్టీ అథార్టీ(ఎన్‌డీఎస్ఏ) సూచించింది. గత కొన్ని రోజులుగా ఈ పనులు జరుగుతున్నాయి. ఒక బ్యారేజీలో ఇప్పుడిప్పుడే ప్రారంభమవుతుంటే, రెండు బ్యారేజీల్లో కొన్ని రోజుల క్రితం ప్రారంభమై వేగం మిగతా 2 పేజీలో

## ఐటీ పరిశ్రమకు కార్మిక చట్ట మినహాయింపులు



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

ఐటీ పరిశ్రమలో రాత్రివేళ విధుల్లో మహిళా ఉద్యోగులు పనిచేసేందుకు అనుమతిచ్చిన ప్రభుత్వం.. వారికి అవసరమైన భద్రత, ఇంటి నుంచి రవాణా సదుపాయాలు కల్పించాలని సూచించింది. ఐటీ సంస్థల్లో పనిచేసే మహిళా ఉద్యోగుల చిరునామా, మొబైల్ నంబర్లను అనధికార వ్యక్తులతో పంచుకోవడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు కొన్ని షరతులకు లోబడి రాష్ట్రంలోని ఐటీ ఆధారిత పరిశ్రమలకు తెలంగాణ దుకాణాలు, సముదాయాల చట్టంలోని సెక్షన్లు 15, 16, 21, 23, 31 నుంచి నాలుగేళ్లపాటు మినహాయింపులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. నిర్దేశిత నిబంధనలను అతిక్రమిస్తే కార్మికచట్టం కింద ఇచ్చిన మినహాయింపులు రద్దు చేస్తామని ప్రకటించింది. ఈ నిర్ణయం 2024 మే 30 నుంచి అమల్లోకి వస్తుందని కార్మికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఐ.రాణి కుముదిని ఉత్తర్వులు జారీ చేశారు.

**ఇవీ నిబంధనలు..**

ఉద్యోగులను రాత్రివేళ విధులకు తీసుకువచ్చేటప్పుడు, విధుల అనంతరం తిరిగి డ్రాప్ చేసేటప్పుడు తొలుత వాహనం ఎక్కేవారు, ఆఖరున దిగేవారిలో మహిళలు లేకుండా రూట్లు సిద్ధం చేయాలి.

ఐటీ పరిశ్రమలో ఉద్యోగులు వారానికి 48 గంటలు పనిచేయాలి. అంతకుమించి పనిచేస్తే వారికి ఓవర్‌టైమ్ వేతనాలు చెల్లించాలి.

ప్రతి ఉద్యోగికీ వారాంతపు సెలవు ఇవ్వాలి.

ఉద్యోగులందరికీ ఐడీ కార్డులతో పాటు సంక్షేమ చర్యలు చేపట్టాలి. సెలవు రోజుల్లో పనిచేస్తే వారికి ప్రత్యామ్నాయ సెలవు ఇవ్వాలి.

వాహన డ్రైవర్ల పూర్తి సమాచారం కంపెనీల వద్ద ఉండాలి. వారిని ఉద్యోగంలో చేర్చుకునే ముందు తప్పనిసరిగా పూర్వ తనిఖీ చేయాలి.

ప్రతి సోమవారం ఆ వారంలో తిరగాల్సిన ట్రిప్పులు, రూట్లు, డ్రైవర్ల కేటాయింపు సూపర్‌వైజర్ నిర్ణయిస్తారు. ఉద్యోగులకు సమాచారం లేకుండా సూపర్‌వైజర్ ఆ ట్రిప్పులు, డ్రైవర్లు, షిఫ్టులను మార్చడానికి వీల్లేదు. రాత్రి 8 నుంచి ఉదయం 6 గంటల మధ్యలో మహిళా ఉద్యోగుల పికప్, డ్రాప్ ఉంటే తప్పనిసరిగా భద్రతా సిబ్బంది వెంట ఉండాలి.

# ఇక సమిష్టి నిర్ణయాలు

**కలసికట్టుగా ముందుకెళ్తాం**

**ఎన్డీయే అత్యంత బలమైన కూటమి**

**100 సీట్లయినా కాంగ్రెస్‌కు రాలేదు**

**దక్షిణాదిలోనూ కమలానికి ఆదరణ**

**ఎన్డీయే పక్షాల ఎంపీలు, నేతల సమావేశంలో మోదీ**



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

ఎన్డీయే సర్కారు అన్ని నిర్ణయాలనూ సమష్టిగా తీసుకుంటుందని, అదే తమ లక్ష్యమని ప్రధాని నరేంద్రమోదీ ఉద్ఘాటించారు. ఏకాభిప్రాయం కోసం తాను పాటుపడతానని, అధికారాన్ని పొందడానికి కాకుండా 'దేశమే ముందు' అనే సూత్రానికి కట్టుబడిన సహజసిద్ధ కూటమి తమదని తెలిపారు. ప్రభుత్వ ఏర్పాటుకు మెజారిటీ అవసరమని, దేశాన్ని నడపించడానికి మాత్రం ఏకాభిప్రాయం ఉండాలని అన్నారు. అన్ని మతాలనూ సమానంగా చూడాలనేది తమ సిద్ధాంతమని వివరించారు. పాత పార్లమెంటు భవనంలోని సెంట్రల్ హాల్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో– కూటమి లోక్‌సభా పక్షనేతగా ఏకగ్రీవంగా ఎన్నికైన తర్వాత ఆయన.. భాగస్వామ్య పక్షాల నేతలు, నూతన ఎంపీలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజాస్వామ్యంపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని దెబ్బకొట్టేందుకు విపక్షం ప్రయత్నిస్తోందని, ఎన్డీయే కూటమే విజయం సాధించినా దానిని ఓటమిగా చూపాలనుకుంటోందని ఆయన విమర్శించారు. భాగస్వామ్య పక్షాలు, గణాంకాల పరంగా ఏవిధంగా చూసినా ఎన్డీయే అత్యంత బలమైన కూటమి అని పేర్కొన్నారు. మిత్రపక్షాలకు కృతజ్ఞతలు తెలిపారు. కొత్త సర్కారు ఎలా ఉండబోతోంది, తన దార్శనికత ఏమిటనేది వివరించారు. భాజపా లోక్‌సభాపక్ష నేతగా, భాజపా పార్లమెంటరీ పార్టీ నేతగా కూడా ఆయన ఎన్నికయ్యారు. సమావేశం తర్వాత నేతలంతా రాష్ట్రపతిని కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరుతూ లేఖ సమర్పించారు. దానిని పరిగణనలోకి తీసుకున్న రాష్ట్రపతి.. నూతన ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించారు. ఆదివారం సాయంత్రం మోదీ ప్రమాణం చేస్తారు.

**ఫలితాల తర్వాత నోరు మూసేశారు**

ఈవీఎంల విశ్వసనీయతను, ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించినవారు ఈవీఎంలకు శవయాత్ర నిర్వహిస్తారని తాను భావించానని, ఈ నెల నాలుగో తేదీ తర్వాత వారంతా నోరు మూశారని, ఇదే ప్రజాస్వామ్య బలమని మిగతా 2 పేజీలో

# నేటి నుంచి టీచర్ల బదిలీలు, పదోన్నతులు

**మల్టీ జోన్-1, 2 వారీగా షెడ్యూల్ జారీ, జోన్-1లో ఈ నెల 22కు, జోన్-2లో 30వ తేదీకి ప్రక్రియ పూర్తి**

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం తెలపడంతో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన శుక్రవారం సాయంత్రం షెడ్యూల్ విడుదల చేశారు. ఈ నెల 8వ తేదీ నుంచి ప్రక్రియ మొదలు కానుంది. గత ఏడాది సెప్టెంబరులో న్యాయ వివాదాలతో ప్రక్రియ అర్ధంతరంగా ఆగిపోయి విషయం తెలిసిందే. మళ్లీ అక్కడి నుంచే ప్రారంభించనున్నారు. ఫలితంగా మల్టీ జోన్-1లో ఈ నెల 8 నుంచి 22వ తేదీ వరకు (15 రోజులు), మల్టీ జోన్-2లో 30వ తేదీ వరకు (23 రోజులు) ప్రక్రియ జరగనుంది. మల్టీ జోన్-2 పరిధిలోని రంగారెడ్డి జిల్లాలో కోర్టు కేసులున్నందున మల్టీ జోన్ స్థాయి అయిన గెజిటెడ్ హెచ్‌ఎంల పదోన్నతులు మాత్రమే పూర్తి చేస్తారు.

**పదోన్నతులు పొందేది 18,495 మంది**

రాష్ట్రవ్యాప్తంగా 18,495 మంది ఉపాధ్యాయులు పదోన్నతి పొందనున్నారు. ప్రధానోపాధ్యాయులుగా 763 మంది, స్కూల్ అసిస్టెంట్లుగా 5,123, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులుగా 2,130, భాషా పండితులు, పీఈటీలు 10,479 మంది స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ పొందనున్నారు. గత ఏడాది గెజిటెడ్ హెచ్‌ఎంలుగా రెండు జోన్లలో 1250 మందికి పదోన్నతి లభించింది.

గత ఏడాది 12,472 మంది బదిలీ అయ్యారు. ఈసారి మరో 40 వేల మందికి పైగా బదిలీ అవుతారని విద్యాశాఖ అంచనా వేసింది. ఉద్యోగ విరమణ సమయం మూడేళ్లలోపు ఉన్న వారిని బదిలీ చేయరు.



**మల్టీ జోన్-1 (వరంగల్) షెడ్యూల్**

**8 నుంచి 9 వరకు:** స్కూల్ అసిస్టెంట్ పోస్టుకు అర్హులైన వారి సీనియారిటీ జాబితా (ఎస్‌జీటీ, సమానమైన) ప్రదర్శన

**13–16 వరకు:** ఆన్‌లైన్ పోర్టల్‌లో వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవడం, పదోన్నతి ఉత్తర్వుల జారీ

**17వ తేదీ:** ఎస్‌జీటీల బదిలీలకు ఖాళీల వెల్లడి

**18–20 వరకు:** సీనియారిటీ జాబితా వెల్లడి, వెబ్ ఆప్షన్ల నమోదు

**21–22 వరకు:** ఎస్‌జీటీలకు బదిలీ ఉత్తర్వుల జారీ

**మల్టీ జోన్-2 షెడ్యూల్ ఇదీ...**

**8న:** గెజిటెడ్ హెచ్‌ఎం పదోన్నతులకు అర్హులైన స్కూల్ అసిస్టెంట్ల జాబితా వెల్లడి

**10–11 వరకు:** తుది సీనియారిటీ జాబితా వెల్లడి, వెబ్ ఆప్షన్ల నమోదు, పదోన్నతి ఉత్తర్వుల జారీ

**12–13 వరకు:** స్కూల్ అసిస్టెంట్ల ఖాళీల వెల్లడి

**16–18 వరకు:** స్కూల్ అసిస్టెంట్ల బదిలీలకు తుది సీనియారిటీ జాబితా వెల్లడి, ఆప్షన్ల నమోదు

**19న:** స్కూల్ అసిస్టెంట్ల బదిలీ ఉత్తర్వుల జారీ

**20న:** స్కూల్ అసిస్టెంట్ల బదిలీల తర్వాత ఖాళీల వెల్లడి. వాటిని ఎస్‌జీటీలకు పదోన్నతి ఇచ్చి భర్తీ చేస్తారు.

**21–24 వరకు:** స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతికి అర్హులైన ఎస్‌జీటీ తుది సీనియారిటీ జాబితా ప్రదర్శన, పదోన్నతి ఉత్తర్వుల జారీ

**25న:** ఎస్‌జీటీ ఖాళీల వెల్లడి

**26–28వ తేదీ:** బదిలీల కోసం ఎస్‌జీటీల తుది సీనియారిటీ జాబితా ప్రదర్శన, వెబ్ ఆప్షన్ల నమోదు

**29–30 వరకు:** ఎస్‌జీటీల బదిలీ ఉత్తర్వుల జారీ

**ఉపాధ్యాయ సంఘాల హర్షం**

తొమ్మిది నెలలుగా వేచిచూస్తున్న ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల షెడ్యూల్ విడుదల చేయడంపై పలు సంఘాలు హర్షం ప్రకటించాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంలకు కృతజ్ఞతలు తెలిపాయి. ఈ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎస్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్ కోరారు. రంగారెడ్డి జిల్లాలో జీహెచ్‌ఎం పదోన్నతులు ఇస్తున్నందుకు ప్రభుత్వానికి పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.చెన్నయ్య కృతజ్ఞతలు తెలిపారు. పీఈటీల పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేస్తున్నందుకు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు రాష్ట్ర అధ్యక్షుడు (ఆర్‌యూపీపీటీఎస్) సి.జగదీష్, రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ, తెలంగాణ (ఎస్ఎల్‌టీఏ టీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు చక్రవర్తుల శ్రీనివాస్, ఆర్‌యూపీపీ తెలంగాణ ప్రతినిధులు వేర్వేరు ప్రకటనల్లో కృతజ్ఞతలు తెలిపారు.






# రేపే మోదీ పట్టాభిషేకం

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటి పేజీ తరువాయి

ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ పట్టాభిషేకానికి ముహూర్తం ఖరారైంది. ఆదివారం సాయంత్రం 7.15 గంటలకు రాష్ట్రపతి భవన్‌లో జరిగే కార్యక్రమంలో ఆయన ప్రధానిగా మూడోసారి ప్రమాణం చేయనున్నారు. దీనికి సంబంధించిన లాంఛనాలన్నీ పూర్తిచేశారు. అట్టహాసంగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈనెల 5న ఎన్డీయే పార్టీల నేతలు కలిసి నరేంద్రమోదీని తమ నాయకుడిగా ప్రకటించగా శుక్రవారం కూటమి ఎంపీలంతా సమావేశమై ముక్తకంఠంతో ఆమోదముద్ర వేశారు. పార్లమెంటు పాత భవనంలోని సెంట్రల్ హాల్‌లో సుమారు రెండున్నర గంటలపాటు ఎన్డీయే పక్షాల అధినేతలు, లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు, ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు సమావేశమయ్యారు. మోదీ నాయకత్వాన్ని ఆమోదిస్తూ ఎంపీలు ఏకగ్రీవ తీర్మానం చేశారు. తర్వాత ఎన్డీయే నేతలు ఆ ప్రతిని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు సమర్పించారు. ప్రభుత్వ ఏర్పాటుకు మోదీని ఆహ్వానించాల్సిందిగా కోరారు. ఆ మేరకు ప్రధానమంత్రిని రాష్ట్రపతి ఆహ్వానించి ప్రభుత్వాన్ని, మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడానికి ఆమోదం తెలిపే లేఖను అందించారు. ఈ విషయాన్ని మోదీ రాష్ట్రపతి భవన్ వద్ద మీడియాకు వెల్లడించారు. వివరాలు ఆయన మాటల్లోనే..

### 18కి చాలా ప్రాధాన్యం: మోదీ

“18వ లోక్‌సభ ఏర్పాటవుతోంది. మనిషి జీవితంలోనూ 18కి చాలా ప్రాధాన్యం ఉంది. టీనేజ్ పూర్తిచేసుకొనే వయసు ఇది. ఒకరకంగా ఇది కొత్తశక్తిని ఇస్తోంది. స్వాతంత్ర్య అమృతోత్సవం ముగిసిన వెంటనే జరిగిన తొలి ఎన్నిక ఇది. 2047కల్లా దేశం స్వాతంత్ర్య శత వసంతోత్సవాలు జరుపుకొనేనాటికి మనం కన్న కలలన్నీ నెరవేర్చుకోవడానికి పునాదివేసే లోక్‌సభ ఇదే. మూడోసారి దేశానికి సేవ చేయడానికి ప్రజలు అవకాశమిచ్చారు. ఇందుకు ప్రజలకు ధన్యవాదాలు. గత రెండు పర్యాయాల్లో వేగంగా దేశం వేసిన ముందడుగు, సమాజంలోని ప్రతి విభాగంలో కనిపిస్తున్న స్పష్టమైన మార్పు ప్రతి భారతీయుడికి గర్వకారణం. 18వ లోక్‌సభ పదవీకాలంలోనూ మేం అదే వేగంతో, అంకితభావంతో దేశ ఆకాంక్షలు పూర్తిచేయడానికి పనిచేస్తాం.

### అట్టహాసంగా నాయకుడి ఎంపిక

ఎన్డీయే పక్షాల నేతగా నరేంద్ర మోదీని ఎంపిక చేసే కార్యక్రమం అట్టహాసంగా సాగింది. కూటమి ఎంపీలు, ఎన్డీయే ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రుల సమక్షంలో కరతాళ ధ్వనుల మధ్య మోదీ ఎన్నిక పూర్తయింది. ఉదయం సెంట్రల్‌హాల్‌లోకి మోదీ వచ్చిన వెంటనే భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా ఆయనకు కండువా కప్పి ఆహ్వానించారు. వేదికపై మోదీ, తెదేపా అధినేత చంద్రబాబు, జేడీయూ అగ్రనేత నీతీశ్‌కుమార్‌లు పక్కపక్కనే కూర్చొని మాట్లాడుకున్నారు. నడ్డా స్వాగతోపన్యాసం చేస్తూ మోదీని కూటమి నేతగా ఎన్నుకోవడాన్ని చరిత్రాత్మక క్షణంగా అభివర్ణించారు. దీనికి సాక్షులుగా నిలవడాన్ని అదృష్టంగా అభివర్ణించారు. ఎన్డీయే కూటమి నేతగా మోదీ పేరును ప్రస్తావిస్తూ రాజ్‌నాథ్‌సింగ్ తీర్మానం ప్రవేశపెట్టారు. 1962 తర్వాత ఏ నాయకుడూ మూడోసారి వరుసగా ప్రధానమంత్రి కాలేదని చెప్పారు. ఎన్డీయే ఎంపీలంతా లేచి మోదీ...మోదీ... అని నినదిస్తూ తమ సమ్మతి తెలిపారు. అమిత్‌షా, నితిన్ గడ్కరీ, చంద్రబాబు, పవన్‌కల్యాణ్, నీతీశ్‌కుమార్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే, అజిత్‌పవార్, చిరాగ్ పాస్వాన్, జితిన్‌రామ్ మాంఝీ, హెచ్‌డీ కుమారస్వామి, అనుప్రియా పటేల్ తదితరులు బలపరిచారు.

# సమష్టిగానే నిర్ణయాలు

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటి పేజీ తరువాయి

### ఫలితాల తర్వాత నోరు మూసేశారు

ఈవీఎంల విశ్వసనీయతను, ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించినవారు ఈవీఎంలకు శవయాత్ర నిర్వహిస్తారని తాను భావించానని, ఈ నెల నాలుగో తేదీ తర్వాత వారంతా నోరు మూశారని, ఇదే ప్రజాస్వామ్య బలమని మోదీ అన్నారు. ఈవీఎంలు, ఈసీపై అనుమానాలు వ్యక్తంచేసినవారు ఒకవేళ ఎన్నికల ఫలితాలు తమకు తగ్గట్టు రాకపోతే దేశమంతటా మంటలు రేకెత్తించాలని చూశారని ఆరోపించారు. ఇకనైనా కనీసం ఐదేళ్లపాటు ఈవీఎంలపై ప్రశ్నలు లేవనెత్తబోరని ఆశిస్తున్నట్లు చెప్పారు. యూపీఐ, ఆధార్ వంటి సాంకేతిక పురోగతిని ప్రశ్నించినప్పుడే ఇండియా కూటమివారు మునుపటి శతాబ్దానికి చెందిన వారని అర్థమైందని ఎద్దేవా చేశారు. రాబోయే పదేళ్లలో సుపరిపాలన, అభివృద్ధి, నాణ్యమైన జీవితం అనే అంశాలపై ప్రధానంగా దృష్టి సారిస్తామని చెప్పారు. “కాంగ్రెస్ చాలా వేగంగా పతనమవుతోంది. పదేళ్ల తర్వాత కూడా ఆ పార్టీ గుణపాఠాలు నేర్చుకోలేదు. కాంగ్రెస్ హయాంలో వారి సొంత ప్రధానినే అవమానించారు. గత మూడు ఎన్నికల్లో వారికొచ్చిన స్థానాలు.. ఈ ఒక్క ఎన్నికల్లో మేం సాధించిన సీట్ల కంటే తక్కువే. ఈసారి 100 స్థానాల మార్కునైనా ఆ పార్టీ చేరుకోలేదు” అని వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. తమ పదేళ్ల పాలన కేవలం ట్రైలర్ మాత్రమేనన్నారు.

### బాబుతో చరిత్రాత్మక విజయం సాధించాం

“దక్షిణాది ప్రజలు ఎన్డీయేను ఆదరించారు. అక్కడ సరికొత్త రాజకీయాల పునాదిని మనం బలోపేతం చేసుకున్నాం. ఏపీ ప్రజలు కూటమికి పెద్ద ఎత్తున మద్దతిచ్చారు. చంద్రబాబుతో కలిసి చరిత్రాత్మక విజయాన్ని సొంతం చేసుకున్నాం. ఏపీలో ఇంత భారీ విజయం ప్రజల ఆకాంక్షలను అద్దం పట్టింది. తమిళనాడులో సీట్లు గెలవలేకపోయినా ఓట్లు పెరిగాయి. మనకు భవిష్యత్తు ఉందనే స్పష్టమైన సందేశాన్ని అవి చాటాయి. కేరళలో విజయావకాశాలు లేకపోయినా మన కార్యకర్తలు వెనక్కి తగ్గలేదు. అక్కడ చాలామంది బలిదానాలు చేశారు. వారి సంఖ్య జమ్మూ-కశ్మీర్‌లో ప్రాణాలు కోల్పోయినవారికంటే ఎక్కువ. తొలిసారి అక్కడి నుంచి మన ప్రతినిధి (సురేశ్ గోపి) లోక్‌సభలో అడుగుపెడుతున్నారు. గత 30 ఏళ్లలో దేశాన్ని మూడుసార్లు ఐదేళ్లు చొప్పున ఎన్డీయే పాలించింది. మరోసారి ఐదేళ్ల పాలనకు ప్రజలకు అవకాశమిచ్చారు. ఎన్డీయే అంటేనే సుపరిపాలన. పేదల సంక్షేమమే మనందరి ప్రథమ కర్తవ్యం. దేశ అభివృద్ధి చరిత్రలో కొత్త అధ్యాయం లిఖించాం. వికసిత్ భారత్ స్వప్నాన్ని సాకారం చేసి తీరుతాం. ఎన్నికల ముందు పొత్తు పెట్టుకున్న కూటమి ఇంతగా ఎప్పుడూ విజయవంతం కాలేదు” అని మోదీ అన్నారు.

### నా సంతకంతోనూ క్యాబినెట్ జాబితా ప్రచారం చేస్తారు

మంత్రి పదవులు, శాఖల కేటాయింపు గురించి వ్యాప్తిలో ఉన్న వదంతులను విశ్వసించవద్దని ప్రధాని కోరారు. తన సంతకంతోనూ ఒక జాబితాను బయటకు తెచ్చేలా సాంకేతికత అందుబాటులో ఉందన్నారు. ఇలాంటి వదంతులను ‘ఇండి’ కూటమి కూడా వ్యాప్తిచేసే అవకాశం ఉందన్నారు. మంత్రి పదవులను ఇస్తామని ఎరవేసి కూడా ఎంపీలను కొంతమంది సంప్రదించే అవకాశం ఉందని, ఫోన్‌కాల్స్ వస్తే అవి ఎవరినుంచో ధ్రువీకరించుకోవాలని సూచించారు. భేటీలో తెదేపా అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌లతో పాటు కూటమి పక్షాల నేతలు నీతీశ్‌కుమార్, ఏక్‌నాథ్ శిందే, చిరాగ్ పాస్వాన్, హెచ్.డి.కుమారస్వామి, అజిత్ పవార్, అనుప్రియా పటేల్ తదితరులు పాల్గొన్నారు. భాజపా, తెదేపా, జేడీయూ, శివసేన, లోక్‌జన్‌శక్తి (రాంవిలాస్), ఎన్‌సీపీ, జేడీఎస్, జనసేన, అప్నాదళ్ ఎంపీలు, ఎన్డీయే పార్టీల సీఎంలు, డిప్యూటీ సీఎంలు హాజరయ్యారు.

### ప్రతి క్షణం రాజ్యాంగ పరిరక్షణకే

రాజ్యాంగంలో పొందుపరిచిన పవిత్ర విలువల పరిరక్షణకే తన జీవితంలో ప్రతి క్షణం అంకితమైందని మోదీ ‘ఎక్స్’లో పేర్కొన్నారు. పార్లమెంటులో రాజ్యాంగానికి తాను తలవంచి నమస్కరిస్తున్న ఫొటోను దీనికి జతచేశారు. పేద కుటుంబంలో జన్మించినా దేశానికి సేవచేసే భాగ్యం తనలాంటివారికి దక్కిందంటే దానికి రాజ్యాంగమే కారణమని అన్నారు. ఎన్డీయే తనపై ఉంచిన విశ్వాసాన్ని వినమ్రంగా స్వీకరిస్తున్నానని, ఎంపీలకు, భాగస్వాములకు రుణపడి ఉంటానని చెప్పారు.

### ఎన్డీయే అంటే...

ఎన్డీయేకు తనదైన శైలిలో మోదీ వివరణ ఇచ్చారు. ఎన్డీయే అంటే న్యూ (సరికొత్త), డెవలప్డ్ (అభివృద్ధి చెందిన), యాస్పిరేషనల్ (ఆకాంక్షిత) భారతదేశమని పేర్కొన్నారు. పొత్తులు కేవలం లోక్‌సభ ఎన్నికల కోసమే అని ఇప్పటికే విపక్ష ఇండియా కూటమి పార్టీలు చెబుతున్నాయని, అది వారి స్వభావానికి, అధికార దాహానికి నిదర్శనమని చెప్పారు. ‘మనం ఓడిపోయామని వారు అంటున్నారు. ఎక్కడ ఓడిపోయాం?.. మనం నిన్న ఉన్నాం, ఈ రోజు ఉన్నాం, రేపూ ఉంటాం. ఏ ప్రమాణాల ప్రకారం చూసినా ఎన్డీయేది ఘనమైన విజయమని ప్రపంచం గుర్తించింది. ఇండియా కూటమి క్రమేపీ మునిగిపోతూ అగాథంలోకి జారిపోతోంది. మన విజయం కోసం పోరాడిన లక్షలమంది కార్యకర్తలకు వందనం’ అని పేర్కొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ మల్లన్న కే

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటి పేజీ తరువాయి

### 20 వేల ఓట్లలో కానరాని ‘రెండో ప్రాధాన్యం’

స్వతంత్ర అభ్యర్థి, నాలుగో స్థానంలో ఓట్లు సాధించిన పాలకూరి అశోక్, భాజపా అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డిలకు కలిపి.. తొలి ప్రాధాన్యం కింద 73,110 ఓట్లు పడగా.. వీటిలో సుమారు 20 వేల బ్యాలెట్ పత్రాల్లో ఆ ఓటర్లు రెండో ప్రాధాన్య ఓట్లు వేయలేదు. దీంతో ఈ ఇద్దరు అభ్యర్థుల రెండో ప్రాధాన్య ఓట్లు తనకే వస్తాయని ధీమాగా ఉన్న రాకేశ్‌రెడ్డి ఆ మేరకు ఓట్లు కోల్పోయి.. ఓటమిని అంగీకరించారు. ‘సాంకేతికంగా ఓడినా.. నైతికంగా విజయం నాదే. నియోజకవర్గ పరిధిలో అధికార పార్టీ తరఫున 32 మంది ఎమ్మెల్యేలు, ఐదుగురు మంత్రులున్నా వారి అభ్యర్థికి గట్టి పోటీ ఇచ్చాను. ఓడినా ప్రజల మధ్యనే ఉంటాను. నాకు ఈ అవకాశం ఇచ్చిన కేసీఆర్‌కు, ఓటేసిన పార్టీ కార్యకర్తలు, నాయకులు, పట్టభద్రులందరికీ ధన్యవాదాలు’ అని రాకేశ్‌రెడ్డి అన్నారు.

### నాలుగో ప్రయత్నంలో మల్లన్న విజయం

తీన్మార్ మల్లన్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడం ఇది మూడోసారి. ఒకసారి శాసనసభకు కూడా పోటీ చేశారు. తొలిసారి 2015లో పట్టభద్రుల ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా.. అనంతరం 2019లో హుజూర్‌నగర్ శాసనసభ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2021 పట్టభద్రుల ఎన్నికల్లో రెండోసారి పోటీ చేసి రెండో స్థానంలో నిలిచారు. తాజా ఉప ఎన్నికలో అధికార పార్టీ బలపర్చిన అభ్యర్థిగా రంగంలోకి దిగి విజయం సాధించారు. ఆయన స్వగ్రామం యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం మాదాపూర్.

# ఊపందుకొంటున్న ‘కాళేశ్వరం’ మరమ్మతులు

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటి పేజీ తరువాయి

### సుందిళ్ల బ్యారేజీలో...

సుందిళ్ల బ్యారేజీలో చెల్లా చెదురైన సీసీబ్లాక్‌లను అమర్చే పని ప్రారంభమైంది. ఇక్కడ నాలుగు వెంట్లలో సీపేజీ ఉందని, గ్రౌటింగ్ ఇంకా ప్రారంభం కాలేదని ఈఎన్సీ మంత్రి దృష్టికి తెచ్చారు. ‘గ్రౌటింగ్ చేసేందుకు బోర్‌హోల్స్ వేయడం, గ్రౌటింగ్ చేయడం, జియో టెక్నికల్ ఇన్వెస్టిగేషన్స్‌కు బోర్‌హోల్స్ వేయడం ఇంకా ప్రారంభం కాలేదు. సీసీ బ్లాకులను పునరుద్ధరించే పని ఇంకా 59 వెంట్ల వద్ద చేయాల్సి ఉంది’ అని ఇంజినీర్లు తెలిపారు. పెండింగ్ పనులపై ఎస్‌ఈ కరుణాకర్, ఈఈ ఓంకార్‌సింగ్‌ను మంత్రి ప్రశ్నించారు. ‘ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ప్రకారం పనులు చేయాలని ఏజెన్సీకి ఎప్పుడు లేఖ ఇచ్చారు? ఆ ప్రకారం పనులు జరుగుతున్నాయో లేదో ఎందుకు పట్టించుకోలేదు’ అని అడిగారు. ‘సీసీ బ్లాకుల పునరుద్ధరణ పని సగం అయిపోయింది. డీవాటరింగ్ చేసిన వెంటనే బోర్‌హోల్స్ వేసి గ్రౌటింగ్ చేస్తాం. నిర్ణీత సమయంలోగానే పనులు పూర్తి చేస్తాం’ అని నిర్మాణ సంస్థ నవయుగ డైరెక్టర్ రమేష్ మంత్రికి వివరించారు. వేగంగా చేస్తే సుందిళ్లలో పది రోజుల్లో పనులు అయిపోతాయని ఈఎన్సీ మంత్రి దృష్టికి తెచ్చారు.

### మేడిగడ్డలో షీట్‌పైల్స్ పనితీరు గురించి తెలుసుకొనేందుకు చేస్తున్న డ్రిల్లింగ్

అదనపు స్టిల్లింగ్ బేసిన్ అవసరం

అన్నారంలో తాత్కాలిక మరమ్మతులు వేగంగా జరుగుతున్నాయని, శాశ్వత పరిష్కారానికి అదనపు స్టిల్లింగ్ బేసిన్ అవసరమని ఇంజినీర్లు, నిర్మాణ సంస్థ ప్రతినిధి మంత్రి దృష్టికి తెచ్చారు. చెల్లా చెదురైన సీసీ బ్లాకులను అమర్చడం, డ్రిల్లింగ్, గ్రౌటింగ్ ప్రారంభమయ్యాయని బ్యారేజీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ యాదగిరి, నిర్మాణ సంస్థ ఆప్కాన్స్ ప్రతినిధి మల్లికార్జునరావు వివరించారు. ‘సిమెంట్ గ్రౌటింగ్ చేశాం. పై నుంచి దిగువదాకా ఎక్కడా సీపేజీ కనిపించడం లేదు. అయినా ఉంటుందనే అభిప్రాయాన్ని ఎన్ఐటీ నిపుణులు వ్యక్తం చేశారు. దాంతో సిమెంట్ వాల్ గ్రౌటింగ్ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నాం. ఇసుకను తీయించాం. ఎగువ, దిగువ 600 మీటర్ల దూరం నదిలో పరీక్ష చేయడానికి కూడా ఏర్పాటు చేశాం. పుణెలోని సీడబ్ల్యూపీఆర్ఎస్(సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్) నిపుణులు వచ్చి పరిశీలించారు. ఏమేం పరీక్షలు చేయాలో నివేదిక ఇచ్చారు. వారికి రూ.కోటి 13 లక్షలు చెల్లించాల్సి ఉంది’ అని తెలిపారు. ఈ చెల్లింపులలో ఎందుకు జాప్యం జరుగుతోందని మంత్రి అధికారులను ప్రశ్నించారు. 24 గంటల్లో చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని, 72 గంటల్లో పరీక్షలు ప్రారంభించాలని సూచించారు. మేడిగడ్డ, సుందిళ్లకు టెయిల్ వాటర్ ఉందని, అన్నారం బ్యారేజీకి లేకపోవడం వల్ల సమస్యలు వస్తున్నాయని ఇంజినీర్లు మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ సమస్య ఎందుకొచ్చిందని ప్రశ్నించగా, డిజైన్ లోపమని సమాధానమిచ్చారు. షూటింగ్ వెలాసిటీ డిజైన్ ప్రకారం 4.85 మీటర్/సెకండ్ కాగా, వివిధ అధ్యయనాల ప్రకారం 16 నుంచి 18 మీటర్/సెకండ్ ఉన్నందున ప్రస్తుతం చేసే మరమ్మతు పనులు నిలుస్తాయా అని ఇంజినీర్లను అడగ్గా, పుణెలోని సీడబ్ల్యూపీఆర్ఎస్‌లో అధ్యయనం చేయించామని, అదనంగా స్టిల్లింగ్ బేసిన్ నిర్మించడమే దీనికి పరిష్కారమని చెప్పారని నిర్మాణ సంస్థ ప్రతినిధి మంత్రికి ఆ నివేదికను అందజేశారు. ఈ నివేదికను కూడా ఎన్‌డీఎస్‌ఏకు ఇవ్వాలని మంత్రి సూచించారు.

### గేట్లు పూర్తిగా తెరిచి పెట్టేందుకు చర్యలు

వరద వచ్చే లోగా ఈ గేట్లను కూడా ఎత్తి ఉంచడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. సీసీ బ్లాకుల పునరుద్ధరణ, డ్రిల్లింగ్, గ్రౌటింగ్, షీట్ పైల్స్ తదితర అంశాల గురించి చీఫ్ ఇంజినీర్ సుధాకర్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ తిరుపతిరావు, ఎల్అండ్‌టీ నిర్మాణ సంస్థ ప్రతినిధి సురేష్‌కుమార్‌లు వివరించారు. తొమ్మిది చోట్ల, దిగువన నాలుగు చోట్ల పూర్తయింది. కోసం బోర్ హోల్ డేటాకు డ్రిల్లింగ్ చేపట్టాల్సి ఉంది. ఏడో బ్లాక్‌లో జడ్ టైప్ షీట్ పైల్స్ 320 వేయాల్సి ఉండగా, 50 పూర్తయ్యాయి.

# ఐటీ పరిశ్రమకు కార్మిక చట్ట మినహాయింపులు

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటి పేజీ తరువాయి

ఐటీ పరిశ్రమలో రాత్రివేళ విధుల్లో మహిళా ఉద్యోగులు పనిచేసేందుకు అనుమతిచ్చిన ప్రభుత్వం.. వారికి అవసరమైన భద్రత, ఇంటి నుంచి రవాణా సదుపాయాలు కల్పించాలని సూచించింది. ఐటీ సంస్థల్లో పనిచేసే మహిళా ఉద్యోగుల చిరునామా, మొబైల్ నంబర్లను అనధికార వ్యక్తులతో పంచుకోవడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు కొన్ని షరతులకు లోబడి రాష్ట్రంలోని ఐటీ ఆధారిత పరిశ్రమలకు తెలంగాణ దుకాణాలు, సముదాయాల చట్టంలోని సెక్షన్లు 15, 16, 21, 23, 31 నుంచి నాలుగేళ్లపాటు మినహాయింపులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. నిర్దేశిత నిబంధనలను అతిక్రమిస్తే కార్మికచట్టం కింద ఇచ్చిన మినహాయింపులు రద్దు చేస్తామని ప్రకటించింది. ఈ నిర్ణయం 2024 మే 30 నుంచి అమల్లోకి వస్తుందని కార్మికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఐ.రాణి కుముదిని ఉత్తర్వులు జారీ చేశారు.

ఇవీ నిబంధనలు..

ఉద్యోగులను రాత్రివేళ విధులకు తీసుకువచ్చేటప్పుడు, విధుల అనంతరం తిరిగి డ్రాప్ చేసేటప్పుడు తొలుత వాహనం ఎక్కేవారు, ఆఖరున దిగేవారిలో మహిళలు లేకుండా రూట్లు సిద్ధం చేయాలి.

ఐటీ పరిశ్రమలో ఉద్యోగులు వారానికి 48 గంటలు పనిచేయాలి. అంతకుమించి పనిచేస్తే వారికి ఓవర్‌టైమ్ వేతనాలు చెల్లించాలి.

ప్రతి ఉద్యోగికీ వారాంతపు సెలవు ఇవ్వాలి.

ఉద్యోగులందరికీ ఐడీ కార్డులతో పాటు సంక్షేమ చర్యలు చేపట్టాలి. సెలవు రోజుల్లో పనిచేస్తే వారికి ప్రత్యామ్నాయ సెలవు ఇవ్వాలి.

వాహన డ్రైవర్ల పూర్తి సమాచారం కంపెనీల వద్ద ఉండాలి. వారిని ఉద్యోగంలో చేర్చుకునే ముందు తప్పనిసరిగా పూర్వ తనిఖీ చేయాలి.

ప్రతి సోమవారం ఆ వారంలో తిరగాల్సిన ట్రిప్పులు, రూట్లు, డ్రైవర్ల కేటాయింపు సూపర్‌వైజర్ నిర్ణయిస్తారు. ఉద్యోగులకు సమాచారం లేకుండా సూపర్‌వైజర్ ఆ ట్రిప్పులు, డ్రైవర్లు, షిఫ్టులను మార్చడానికి వీల్లేదు.

రాత్రి 8 నుంచి ఉదయం 6 గంటల మధ్యలో మహిళా ఉద్యోగుల పికప్, డ్రాప్ ఉంటే తప్పనిసరిగా భద్రతా సిబ్బంది వెంట ఉండాలి.



అక్షర విజేత NEWS

SUBSCRIBE ENABLE NOTIFICATION

విజేత

శనివారం జూన్ 8,2024

# అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో చేపట్టిన బడిబాట కార్యక్రమం



అక్షర విజేత దేవరకొండ :-
మైనంపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో చేపట్టిన బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న. మైనంపల్లి ఎంపీటీసీ కొర్ర గౌతమి-రాంసింగ్ నాయక్ ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్య సంస్థలోనే విద్యార్థుల కు మెరుగైన విద్యతో పాటు మంచి పౌష్టికాహారం లభిస్తుందని అన్నారు. కావున ప్రజలందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాసం అంబేద్కర్,అంగన్వాడీ టీచర్ కమలమ్మ,ఆయా కలమ్మ, ఆశ కార్యకర్త ధనమ్మ మాజీ ఉప సర్పంచ్ వెంకట్, గ్రామస్థులు పాల్గొన్నారు

# మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేద్దాం

**-జూలై 7న వరంగల్ లో ఎం ఆర్ పి ఎస్ 30 సంవత్సరాల ఆవిర్భావ ఉత్సవాలు**

**-పి ఆనంద్ మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు**





అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
జూలై 7న వరంగల్ లో జరగబోయే ఎంఆర్పిఎస్ 30 సంవత్సరాల ఆవిర్భావ ఉత్సవాలను పురస్కరించుకొని మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేద్దామని మహాజన సోషలిస్ట్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాదిగ అన్నారు.శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి వికారాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు పీ.ఆనంద్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ మాదిగల 30సం" కళ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ లక్ష్యంగా జరుగుతున్న పోరాటం చివరి అంచుకు చేరుకుందనీ, బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ చొరవతో ముందుకు సాగిందని నేతలు తెలిపారు.
అదే విధంగా మాదిగ దండోరా ఉద్యమం జులై 7నాటికి 30 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్న సందర్భంగా
ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధిస్తూన్న వేల వరంగల్ జిల్లా వేదికగా లక్షలాది మంది మదిగలతో ఆత్మగౌరవ కవాతు నిర్వహించనున్నమని జూన్ 1న ఆంధ్ర ప్రదేశ్ చీరల వేదికగా జరిగిన ఎంఆర్పిఎస్ జాతీయ కార్యవర్గ సమావేశంలో నిర్ణయించారు. అందులో భాగంగా ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించుకునీ ఈ సమావేశనికి జిల్లా నాయకత్వం అందరూ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ మాదిగ,మాదిని సోషలిస్ట్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాస్ మాదిగ,ఉపాధ్యక్షులు తానే నర్సింలు మాదిగ. కార్యదర్శి మహేందర్ మాదిగ,ఎం ఎస్ పి సీనియర్ నాయకులు డప్పు మోహన్ మాదిగ,బాబు మాదిగ,మాదిగ మహిళా విభాగం జిల్లా నాయకురాలు పుష్ప రాణి మాదిగ,అన్నపూర్ణ మాదిగ,సీనియర్ నాయకులు కిష్టన్న మాదిగ,భరత్ కుమార్ మాదిగ, సుధాకర్ మాదిగ, సమృద్ధి మాదిగ,జగదీష్ మాదిగ, శ్రీశైల మాదిగ, శివాజీ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం

## - మరియు యూట్యూబ్ సాంగ్ ప్రారంభోత్సవం

అక్షర విజేత దేవరకొండ :



దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనము నందు ఉదయం 8 గంటలకు భవనం ఆవరణలో అధ్యక్షుడు ఆన్ విటి సభ్యులతో కలిసి మొక్కను నాటినారు. అనంతరం గొబ్బరకాయ కొట్టి యూట్యూబ్ సాంగ్ సన్నివేశానీ ప్రారంభించి యూట్యూబ్ టీమ్ కి శుభాకాంక్షలు తెలియజేసినారు. అధ్యక్షుడు ఆన్ విటి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలు పెంచాలని, ప్రతి ఇంటి ముందల మొక్కను నాటాలని, రోడ్డు ఇరువైపులా మొక్కలు నాటాలని, ముఖ్యంగా యువత ముందుకు వచ్చి ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టాలని, ప్రతి ఒక్కరి ఇంటి ముందల చెట్టు ఉండడం వల్ల మంచి ఆక్సిజన్ అందుతుందనీ పచ్చదనంతో కంటి చూపు పెరుగుతుందనీ వాతావరణం లో కాలుష్యం తగ్గుతుందనీ ఈ సంవత్సరం చూస్తే 48 డిగ్రీల నుండి 53 డిగ్రీల వరకు ఎండ తీవ్రత పెరిగిందని దానికి కారణం మనం చెట్లు పెంచకపోవడం అని ముందు ముందు ఇలాగే చెట్లు లేకపోతే ఇంకా ఎండ తీవ్రత పెరిగి ప్రాణాలు కూలిపోయే ప్రమాదాలు ఉంటాయి కాబట్టి, ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా గుర్తించి మొక్కలు నాటాలని సందర్భంగా వారు అన్నారు. అలాగే దేవరకొండ నియోజకవర్గంలో క్రీడాకారులు కళాకారులు ఎంతో నైపుణ్యం ఉన్న కొండ మన దేవరకొండ అని అన్నారు, బంజారా సాంగ్ ఈరోజు చిత్రీకరించడం జరిగినదనీ ఈ బంజారా యూట్యూబ్ సాంగ్ లో హీరోగా ఆర్య, హీరోయిన్ సవిత, అలాగే దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోను నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులో డాన్స్ నేర్చుకుంటున్న విద్యార్థులు యూట్యూబ్ సాంగులో నటిస్తున్నారనీ, డాన్స్ మాస్టర్ కొరియోగ్రాఫర్ జగన్ ఆధ్వర్యంలో వీరందరూ నేర్చుకున్నారని, వీరందరూ దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు కావడం ఎంతో గర్వంగా ఉందని అధ్యక్షుడు ఆన్ విటి తెలియజేసినారు. క్రీడాకారులకు కళాకారులకు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఎప్పుడు అండగా ఉంటుందని సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, సముద్రాల వెంకన్న, అంజి, వేణుగోపాల చారి, మాకం మహేష్ ,సైదులు, బాలరాజు, బాలాజీ, సత్యం ,అమిత్, గంగరాజు ,సుభాష్, మనోజ్, డాన్సర్లు, క్రీడాకారులు, కళాకారులు, నటీనటులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్- 1 ప్రిలిమినరీ రాత పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

అక్షర విజేత సిద్దిపేట



సిద్దిపేట పోలీస్ కమీషనర్ డాక్టర్ బి.అనురాధ, ఐపిఎస్., అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ జూన్ 9 తారీకు (ఆదివారం) నాడు గ్రూప్-1 ప్రిలిమినరీ రాత పరీక్ష సిద్దిపేట పట్టణంలో (21) కేంద్రాల వద్ద సిఆర్పిసి 144 సెక్షన్ విధించడం జరిగింది. జూన్ 9 తారీకు నాడు ఉదయం 0600 నుండి సాయంత్రం 6:00 గం: వరకు అమల్లో వున్నది మరియు పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, మరియు చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని, మరియు పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దు అని మరియు పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అభ్యర్థులనుద్దేశించి మాట్లాడుతూ పరీక్షా సమయానికే 2 గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.పరీక్షా కేంద్రాల చుట్టూ 360 డిగ్రీ ఆవరణలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుంది పరీక్షా కేంద్రాలకు సమీపంలో పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయడం జరిగింది అడిషనల్ డీసీపీలు/02,, ఏసీపీలు/04, సీఐలు /14, ఎస్ఐలు/21, ఏఎస్ఐలు/ హెడ్ కానిస్టేబుళ్లు/ కానిస్టేబుళ్లు/ మహిళా కానిస్టేబుళ్లు/ హొంగార్డులు 257... మొత్తం పోలీస్ అధికారులు సిబ్బంది 298 మందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది..3 రూట్ మొబైల్స్, 3 ఎస్కార్ట్ పార్టీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఆర్టీసీ డిఎం మాట్లాడి ప్రజ్ఞాపూర్/ గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల, మరియు తదితర ప్రాంతాల్లో ప్రత్యేకమైన బస్సులు ఏర్పాటు చేయడం జరిగింది.పరీక్ష వేళలు: ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:00 గం.ఎల వరకు నిర్వహించబడుతుంది. అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి 8:00 గం ల వరకే చేరుకోవాలి.ఉదయం 10:00 గం?ల తర్వాత పరీక్షా కేంద్రం గేట్లు మూసి వేయబడుతాయి.ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను అనుమతించరు.పరీక్షా కేంద్రంలోకి బ్యాగులు, సెల్ ఫోన్లు, స్మార్ట్ ఫోన్లు, వాచ్లు, క్యాలిక్యులేటర్ తదితర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరుఅభ్యర్థులు తమ వెంట పరీక్ష హాల్ టికేట్, మరియు పెన్ మాత్రమే తీసుకురావాలి. ્ పరీక్ష కేంద్రంలో మొబైల్ ఫోన్స్ లాప్టాప్ల పెట్టుకోవడానికి ఎటువంటి సదుపాయాలు ఉండవు.అభ్యర్థులు తమ హాల్ టికెట్ పై పాస్ పోర్ట్ సైజ్ ఫోటో అంటించుకొని రావాలి. లేనిచో పరీక్షకు అనుమతించరు.అభ్యర్థులు తమ హాల్ టికెట్ లో ఉన్న అన్ని సూచనలు తప్పకుండా చదువుకొని పాటించాలి. హాల్ టికెట్ తో పాటు ఎటువంటి ఐడెంటిటీ ప్రూఫ్ల అక్కర్లేదు. పరీక్షకు బయోమెట్రిక్ అటెండెన్స్ (ఆధార్ వేలి ముద్రలు) తప్పనిసరి.ప్రాథమిక పరీక్షకు బయోమెట్రిక్ వేలిముద్రల హాజరు నమోదు చేస్తారు. కాబట్టి మెహిందీ, టాటూలూ వేసుకొని పెట్టుకోవద్దు.విద్యార్థులకు పరిశుద్ధమైన నీరు, హాలుకు దగ్గరలో అందుబాటులో ఉంచబడును.పరీక్ష వేళలు ముగిసేవరకు అభ్యర్థులు హాల్ లోనే ఉండవలెను.అభ్యర్థులు తమ రూమ్ నెంబర్ మరియు కేటాయించిన సీటు వద్దకు చేరుకొని ప్రశ్నాపత్ర కోడ్ ను పరిశీలించుకోవాలి.మరియు అందరు అభ్యర్థులను ఒకేసారి బయటికి పంపిస్తారు.అభ్యర్థులు ఎగ్జామ్ విధి నిర్వాహణలో ఉన్నవారు తప్ప ఎవరినీ పరీక్ష మెయిన్ గేట్ దాటి లోపలికి అనుమతించబడరు.అభ్యర్థులందరికీ బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకోవడం జరుగుతుంది.అభ్యర్థులందరినీ స్ర్కీన్ చేసి క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష కేంద్రంలోకి పంపించడం జరుగుతుంది.మొత్తం 8,223 మంది అభ్యర్థులు హాజరవుతున్నారు. పరీక్ష కేంద్రాల వివరాలు.ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాల, పొన్నాల గ్రామ శివారు బ్లాక్-ఏ 1-2 ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాల పొన్నాల గ్రామ శివారు బ్లాక్-సి 1-2 ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాల పొన్నాల గ్రామ శివారు బ్లాక్-డి 1-2ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాల పొన్నాల గ్రామ శివారు బ్లాక్-ఈ1-2గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, మెదక్ రోడ్ సిద్దిపేట పట్టణం సెంటర్-ఏ.గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, మెదక్ రోడ్ సిద్దిపేట పట్టణం సెంటర్-బి.గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, మెదక్ రోడ్ సిద్దిపేట పట్టణం సెంటర్-సి.ఓయూ పీజీ కాలేజ్ బిసైడ్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ మెదక్ రోడ్ సిద్దిపేట పట్టణం ప్రతిభా డిగ్రీ, పిజి కాలేజ్ కాలేజ్, మెదక్ రోడ్ వికాస్ హై స్కూల్, పొన్నాల గ్రామ శివారు.శ్రీవాణి హై స్కూల్ మైత్రివనం ఎక్సైజ్ ఆఫీస్ పక్కన.ప్రతిభ జూనియర్ కాలేజ్ మెదక్ రోడ్.న్యూ జనరేషన్ జూనియర్ కాలేజ్ మెదక్ రోడ్.గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ కోర్టు వెనకాల చార్వదాన్ స్ట్రీట్ .శ్రీ చైతన్య స్కూల్ రంగదాంపల్లి గ్రామ శివారు. టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్/గర్ల్స్ జూనియర్ కాలేజ్ మిట్టపల్లి గ్రామ శివారు వెల్కటూర్ ఎక్స్ రోడ్.సురభి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కాలేజ్ మిట్టపల్లి గ్రామ శివారు.అంబిటాస్ స్కూల్ భారత్ నగర్ సిద్దిపేట్.బ్రిలియంట్ మైండ్స్ అండ్ రిసోర్స్ కాలేజ్ బ్లాక్ ఆఫీస్ కోమటి చెరువు బైపాస్ రోడ్డు.జడ్పీహెచ్ఎస్ సిద్దిపేట ఇంద్రానగర్.గవర్నమెంట్ హై స్కూల్ మెదక్ రోడ్.

# ఈదురుగాలులకు ధ్వంసమైన రైస్ మిల్లును పరిశీలించిన...

**- జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ...**

**- మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్....**



గద్వాల మండలం గోనుపాడు గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన ఇమాన్ రైస్ మిల్లు గత రెండు మూడు రోజుల నుండి ఈదురుగాలులు బారీగా రావడంతో ధ్వంసమై విషయం తెలుసుకున్న జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ... మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ తో కలిసి పరిశీలించారు...అలాగే మనుషులకు ఎలాంటి ప్రమాదం జరుగలేదని అడిగి తెలుసుకున్నారు...మిల్లు యజమాని కఫిల్ ను పరామర్శించారు..వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ బాబు,కౌన్సిలర్ నరహరి గౌడ్,ఎల్లప్ప,మహ్మద్ ఇసాక్, డిటిడిసి నర్సింహులు, నాగేంద్ర యాదవ్, జమ్మిచేడు సురేష్,కొటేష్, ఆనంద్,కొత్త గణేష్, సి.వై.అనిల్,కురవ శ్రీనివాసులు,కుమ్మరి నారాయణ,తిమ్మయ్య తదితరులు ఉన్నారు

# గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం. రామాయంపేట ఎస్ఐ రంజిత్ కుమార్.



అక్షర విజేత. రామయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట పట్టణ శివారులోని బీసీ కాలనీ గుట్టపైన అందాజా వయసు 40 నుంచి 50 సంవత్సరాలు వయసు గల మగ వ్యక్తి యొక్క మృతదేహం ఉన్నది. అందాజా రెండు నెలల క్రితం ఇతను ఈ గుట్ట పైకి వచ్చి మరణించినట్టుగా ఉందని మృతుడు నల్లటి జిన్ ప్యాంట్, ఆరెంజ్ కలర్ రెడ్ మెడ్ షర్ట్, తలపై నలుపు తెలుపు వెంట్రుకలు ఉన్నట్లు రామాయంపేట ఎస్ ఐ రంజిత్ కుమార్ తెలిపారు.

# రామకోటి రామరాజుకు ఘనసన్మానం

**25సంవత్సరాల కృషి, పట్టుదల అమోఘం: జగదేవపూర్ భక్త బృందం**



అక్షర విజేత గజ్వెల్ :-
గత 25సంవత్సరాల నుండి రామకోటి రామరాజు చేస్తున్న ఆధ్యాత్మిక కృషి పట్టుదల అమోగమని జగదేవపూర్ వెంకటేశ్వర దేవాలయ కమిటీ వారు శుక్రవారం నాడు శాలువా కప్పి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవంతుని సేవ చేసుకోవడం అందరికీ రాదన్నారు. మా జగదేవపూర్ గ్రామస్తులచె భద్రాచల సీతారాముల కళ్యానానికి గోటి తలంబ్రాలు అందజేసి, కళ్యాణం అనంతరం మళ్ళీ ముత్యాల తలంబ్రాలు మాకు అందించడం అందరికీ సాధ్యం అయ్యేపని కాదన్నారు. అలాంటి రామభక్తి సేవ చేసుకోవడం రామకోటి రామరాజుకె చెందిందన్నారు. అందుకే భద్రాచలం దేవస్థానం రామకోటి రామరాజును మరో భక్త రామదాసుగా కీర్తించి సన్మానించడం ఆయన భక్తికి నిదర్శనం అన్నాడు
ఈ కార్యక్రమంలో రామకోటి ప్రతినిధులు చిగుళ్లపల్లి వెంకటేశం, మరిపడిగే రాము, అయిత కేశవులు, బుద్ధ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

SUBSCRIBE ENABLE NOTIFICATION

## అనుమతిలేకుండా మూగజీవాలను అక్రమంగా రవాణా చేసే వారిపై కఠిన చర్యలు-జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ ఐపిఎస్



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:– ఎవరైనా అనుమతులు లేకుండా పశువులను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు దృష్టికి వస్తే సంబంధిత పోలీసులకు లేదా కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలే తప్ప స్వయంగా వెళ్లి అక్రమంగా అడ్డుకోనీ గొడవలు సృష్టించినట్లయితే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలియజేశారు బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమంగా పశువులను రవాణా చేసే అవకాశం ఉన్నందున పోలీసులు పశుసంవర్ధక శాఖ అధికారుల సమన్వయంతో ఆరు చెక్ పోస్ట్ నిర్వహించి ఎలాంటి అక్రమ తరలింపునకు పాల్పడకుండా ముందస్తుగా పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు బక్రీద్ పండుగను శాంతి పూర్వకంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం గట్టి ప్రణాళికలతో కార్యచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు మహారాష్ట్ర సరిహద్దులతో పాటు జిల్లా అంతటా ఆరు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి నిరంతరం వాహనాల తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు జిల్లాలోని ప్రధాన పశువుల సంతలో పశువుల రవాణాకు కావాల్సిన అనుమతి పత్రాలు తనిఖీలు నిర్వహించి అనుమతులు లేని వాటిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తెలిపారు వధశాలకు అనుమతి లేని పశువులను దూడలు గోవులను అక్రమంగా రవాణా చేయడం చట్టరీత్యా నేరమని పశువుల వ్యాపారులు ఈ సున్నితమైన అంశాన్ని గమనించాలన్నారు పశువులను ఒకచోట నుండి మరొక చోటికి తరలించడానికి పశు వైద్యాధికారి ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా వెంట ఉండాలన్నారు పశువుల సంతలో కొనుగోలు చేసిన పశువులను తీసుకొని వస్తున్నట్లయితే వాటిని అమ్మినా వారి వివరాలు సంబంధిత పశు వైద్యాధికారి ధ్రువీకరించిన ఆరోగ్య రవాణాకు అనుమతి పత్రాలను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు రవాణా చేస్తున్న సమయంలో పశువులకు ఎలాంటి హాని తలపెట్టిన హింసించిన చట్టప్రకారం తరలిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకునే అధికారం పోలీసులకు పశుసంవర్ధక శాఖ అధికారులకు ఉంటుంది బక్రీద్ పండుగ సందర్భంగా ప్రజలు చట్టపరమైన నిబంధనలు పాటిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులకు సహకరించాలని సూచించారు సరిహద్దు చెక్ పోస్టుల వద్ద పోలీసు పశువైద్య డాక్టర్లచే వాహనాల తనిఖీలు చేపట్టి పకడ్బందీ చర్యలు తీసుకుంటారని తెలిపారు పండగలు పూర్తయ్యేవరకు అదనంగా పెట్రోలింగ్ వాహనాలను మోహరించి జిల్లా అంతటా నిఘా పెట్టినట్లు తెలిపారు జిల్లా ప్రజలకు సంపూర్ణ శాంతి పూర్వకమైన వాతావరణం కల్పించేందుకు జిల్లా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారన్నారు శాంతిభద్రతల సమస్యలులేని జిల్లాగా గుర్తింపు పొందడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతతో జిల్లా అభివృద్ధికి తోడ్పడాలన్నారు

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు



అక్షర, విజేత మాక్లూర్ : ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో రైతులకు నాణ్యమైన విత్తనాలనే అందించాలని తహశీల్దార్ షబ్బీర్ విత్తన వ్యాపారస్తులకు సూచించారు. మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో ఉన్న సీడ్స్ దుకాణాలను శుక్రవారం వ్యవసాయ అధికారిని పద్మ, ఎస్సై సుధీర్ రావు తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలో విక్రయిస్తున్న విత్తనాలు, పురుగుమందులు క్షుణంగా పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. కాలం చెల్లిన నకిలీ విత్తనాలు, మందులను రైతులకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రైతుకు తప్పని సరిగా రసీదు ఇవ్వాలని అన్నారు.



## నకిలీ విత్తనాల విక్రయ దారుల పై కఠినంగా వ్యవహరించాలి. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
నకిలీ విత్తనాల విక్రయదారుల పట్ల కఠినంగా వ్యవహరించాలని, అవసరమైతే పిడి ఆక్ట్ క్రింద కేసులు నమోదు చేసి దుకాణాలు సీజ్ చేయాలని బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి అధికారులకు సూచించారు. వరినాట్లు ప్రారంభమైనందున రైతులు నకిలీ విత్తనాల వల్ల నష్టపోక ముందే. వ్యవసాయాధికారులు అవగాహన కలిగించాలన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా పరిషద్ చైర్ పర్సన్ దఫెదార్ శోభ రాజు అధ్యక్షతన జరిగిన జిల్లా ప్రజా పరిషద్ సాధారణ సర్వ సభ్య సమావేశంలో వ్యవసాయ రంగాన్ని సమీక్షిస్తూ టాస్క్ ఫోర్స్ బృందాల ద్వారా విస్తృత తనిఖీలు నిర్వహిస్తూ నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టాలని పోచారం సూచించారు. రైతులకు అవసరమైన పచ్చిరొట్ట విత్తనాలు సరిపడా అందించాలని సూచించగా ఇప్పటి వరకు 4,600 క్వింటాళ్ల జిలుగు, 1343 క్వింటాళ్ల జనుము విత్తనాలను అందజేశామని, అదనపు కేటాయింపుకు ప్రతిపాదనలు పంపామని కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ప్రభుత్వం సన్న ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇస్తుందని ప్రకటించిన విషయాన్ని రైతులకు తెలిపి సన్న ధాన్యం పండించేలా వ్యవసాయ విస్తరణాధికారులు అవగాహన కలిగించాలన్నారు. కొత్తగా ఏర్పడిన మండలాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని, ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ కాన్పులు పెరిగేలా చూడాలన్నారు. సదరం ఆన్ లైన్ స్లాట్ బుకింగ్ లో సాంకేతిక కారణంగా వికలాంగులు నష్టపోకుండా మానవతా దృక్పథంతో వ్యవహరించి సదరం సర్టిఫికెట్లు అందించేలా చూడాలని కోరగారాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడి ఆన్ లైన్ సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. రెండు పడకల గదుల ఇళ్ల పెండింగు బిల్లుల చెల్లింపులు జరిగేలా చూడాలని, కొత్త పథకాల అమలు, పాత పథకాల పేరు మార్పులపై ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించాలని పోచారం శ్రీనివాస్ రెడ్డి కోరారు. విద్యా శాఖ ను సమీక్షిస్తూ రెండు, మూడు రోజులలో అన్ని పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులను అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద 947 పాఠశాలలో విద్యుత్, మంచినీరు, టాయిలెట్స్, చిన్న చిన్న మరమ్మత్తు వంటి పనులు గుర్తించి చేపట్టామన్నారు. గతంలో టాయిలెట్స్ యూనిట్ల నిర్మాణానికి 2 ,3 లక్షల వరకు అంచానాలు ఉండగా నేడు క్రింద ఒక లక్ష రూపాయల లోపే టాయిలెట్స్ యూనిట్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అదేవిధంగా పాఠశాలలను, టాయిలెట్స్ శుభ్రం చేయుటకు ఒక ఉద్యోగి ఏర్పాటుకు ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, త్వరలో నిర్ణయం వెలువడనుందని,మన ఊరు మన బడి క్రింద 18 కోట్ల పెండింగ్ బిల్లుల చెల్లింపుకు చర్యలు తీసుకుంటున్నామని సభ్యులు అడిగిన ప్రశ్నలకు కలెక్టర్ సమాధానమిచ్చారు.పౌర సరఫరాల శాఖ ను సమీక్షిస్తూ ఆరుగాలం కష్టించి పండించి అకాలవర్షాల వల్ల ధాన్యం తడిచి బాధపడుతున్న రైతుల నుండి క్వింటాల్ కు 5 కిలోల చొప్పున తరుగు తీయడం బాధాకరమని, వచ్చే సీజనుకైనా ప్రణాళికాబద్ధంగా ధాన్యం కొనుగోలు చేయాలని పలువురు సభ్యులు సూచించారు. రైతుల నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తున్న చౌక ధరల దుకాణాల ద్వారా దారుణమైన బియ్యం సరఫరా చేస్తున్నారని, వసతి గృహాలు, పాఠశాలలో విద్యార్థులు భోజనం చేయలేని పరిస్థితులలో ఉన్నారని సభ్యులు బాధను వ్యక్తం చేయగా వారంలో ఒక రోజు తహసీల్దార్లు తప్పక హాస్టల్స్,స్కూల్స్ సందర్శించి భోజనం రుచి చూసి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తున్నామన్నారు.

భూగర్భ జలాల పెంపునకు ఉపాధి హామీ పథకం క్రింద జిల్లాలో 20 వేల పంపాడ్స్ నిర్మాణాలు చేపట్టాలని ప్రణాళిక రూపొందించామని కలెక్టర్ తెలిపారు. ఇజిఎస్ క్రింద 4,285 పనులు చేపట్టి 22 లక్షల 60 వేల మందికి ఉపాధి కల్పించామన్నారు. గత రెండు, మూడు సంవత్సరాల నుండి వితంతు పింఛన్లు మంజూరు కావడం లేదని సభ్యులు ప్రశ్నించగా తగు ప్రాసెస్ చేస్తున్నామన్నారు. పలు ప్రాంతాలలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని, వర్షాకాలం ప్రారంభమైనందున ఆర్ అండ్ బి, పంచాయత్ రాజ్ శాఖల ద్వారా మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రమాదాలు జరగకుండా చిన్న చిన్న గుంతలను ఎప్పటికప్పుడు పూడ్చాలని, అవసరమైన దగ్గర బ్రిడ్జిల నిర్మాణం, స్పీడ్ బ్రేకర్లు వంటివి ఏర్పాటు చేయాలని సభ్యులు కోరారు.

నీటిపారుదల శాఖను సమీక్షిస్తూ కాళేశ్వరం ప్రాజెక్ట్ 22వ ప్యాకేజి పనులు, మంజీరా ఎత్తిపోతల పథకం పనులు కొనసాగుతున్నాయని అన్నారు. రైతులు తమ పంట పొలాలకు చెరువుల నుండి మట్టి తీసుకెళ్లుటకు అభ్యంతరం చెప్పవద్దని , రెవిన్యూ, మైన్స్ శాఖల సమన్వయంతో పర్యవేక్షించాలని, రైతుల మధ్య అపోహాలు సృష్టించవద్దని కలెక్టర్ ఎస్ ఈ ని ఆదేశించారు.

పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ కార్యక్రమాలను కూడా సమీక్షించారు.

ఇదే చివరి జెడ్పి సమావేశమని, గత ఐదేండ్ల నుండి సభలు, సమావేశాలు సజావుగా నిర్వహించి ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరింపజేయడంలో సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులకు చైర్ పర్సన్ శోభ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ చందర్, జెడ్పి వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, జిల్లా అధికారులు భాగ్యలక్ష్మి, చంద్రశేఖర్, విజయలక్ష్మి, రాజు, నిత్యానందం,హనుమంత రావు, రవి శంకర్, రాజేంద్ర కుమార్, జెడ్పిటిసి సభ్యులు, ఎంపిపిలు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బడిబాటలో భాగంగా పాఠశాలనుసందర్శించిన దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి.



అక్షర విజేత, కొండమల్లేపల్లి. బడి బాటలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండమల్లేపల్లి యందు స్కూల్ యొక్క అభివృద్ధి కొరకు సందర్శించిన కొండమల్లేపల్లి ఎంపీపీ. ఈ సందర్భంగా వారు నూతనంగా సాంక్షన్ అయిన కిచెన్ షెడ్ ను పరిశీలించారు మరియు అదనపుగదుల కోసం స్థలాలు పరిశీలించారు మరియు టాయిలెట్స్ మంచినీటి సౌకర్యం పరిశీలించడం జరిగింది ఈ సమస్యలన్నీ త్వరలో పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాస్, కొర్రలోక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మెరిసిన గిరిజన ఆణిముత్యం

### రాష్ట్ర స్థాయి సిల్వర్ మెడల్స్ సాధించిన ధర్మసోత్ సింధు ప్రియా.



తల్లాడ అక్షర విజేత: తల్లాడ మండలం రంగ బంజర్. గ్రామానికి చెందిన ధర్మసోత్ దశరద్ నాయక్ శిల్ప కుమార్తె అయినా గిరిజన ఆణిముత్యం ధర్మసోత్ సింధు ప్రియా చిన్నతనం నుండి గేమ్స్ అంటే చాలా ఇష్టంగా పాల్గొనేది. గురువారం హనుమకొండలో నిర్వహించిన పదోవ రాష్ట్రస్థాయి అట్లాటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలో ఖమ్మం ఉమెన్స్ కాలేజీలో ఫస్ట్ ఇయర్ చదువుతున్న క్రీడాకారిని ధర్మసోత్ సింధుప్రియ అండర్ 20 బాలికల విభాగంలో 400 మీటర్ల పరుగులో ద్వితీయ స్థానము సాధించింది.ఖమ్మం జిల్లా ఉమెన్స్ కాలేజీ తరపున సిల్వర్ మెడల్ అందుకున్నారు. అనంతరం సింధు ప్రియ మాట్లాడుతూ కోచ్ వీర రాఘవులు వల్ల నేను సిల్వర్ మెడల్ అందుకోవడం జరిగింది అని కోచ్ కు కృతజ్ఞతలు తెలిపారు

## రామకోటి రామరాజుకు ఘనసన్మానం

### 25సంవత్సరాల కృషి, పట్టుదల అమోఘం: జగదేవపూర్ భక్త బృందం



అక్షర విజేత గజ్వేల్ :– గత 25సంవత్సరాల నుండి రామకోటి రామరాజు చేస్తున్న ఆధ్యాత్మిక కృషి పట్టుదల అమోగమని జగదేవపూర్ వెంకటేశ్వర దేవాలయ కమిటీ వారు శుక్రవారం నాడు శాలువా కప్పి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవంతుని సేవ చేసుకోవడం అందరికీ రాదన్నారు. మా జగదేవపూర్ గ్రామస్తులచె భద్రాచల సీతారాముల కళ్యానానికి గోటి తలంబ్రాలు అందజేసి, కళ్యాణం అనంతరం మళ్ళీ ముత్యాల తలంబ్రాలు మాకు అందించడం అందరికీ సాధ్యం అయ్యేపని కాదన్నారు. అలాంటి రామభక్తి సేవ చేసుకోవడం రామకోటి రామరాజుకె చెందిందన్నారు. అందుకే భద్రాచలం దేవస్థానం రామకోటి రామరాజును మరో భక్త రామదాసుగా కీర్తించి సన్మానించడం ఆయన భక్తికి నిదర్శనం అన్నాడు ఈ కార్యక్రమంలో రామకోటి ప్రతినిధులు చిగుళ్లపల్లి వెంకటేశం, మరిపడిగే రాము, అయిత కేశవులు, బుద్ధ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 17 నుంచి 23 వరకు స్పాట్ అడ్మిషన్స్



అక్షర విజేత , దేవరకొండ రూరల్ : దేవరకొండ పట్టణంలో ప్రభుత్వ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో వివిధ కోర్సుల్లో డిగ్రీ ప్రథమ సంవత్సర ప్రవేశాల కోసం ఈ నెల 17 నుంచి 23 వరకు స్పాట్ అడ్మిషన్స్ జరుగుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ శ్యామల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్పాట్ కౌన్సిలింగ్ కు హాజరయ్యే విద్యార్థినులు అన్ని ఒరిజినల్ సర్టిఫికేట్లతో కళాశాలకు రావాలని సూచించారు. పూర్తి వివరాలకు కళాశాలలో సంప్రదించాలన్నారు.దేవరకొండ పట్టణంలో ప్రభుత్వ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో వివిధ కోర్సుల్లో డిగ్రీ ప్రథమ సంవత్సర ప్రవేశాల కోసం ఈ నెల 17 నుంచి 23 వరకు స్పాట్ అడ్మిషన్స్ జరుగుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ శ్యామల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్పాట్ కౌన్సిలింగ్ కు హాజరయ్యే విద్యార్థినులు అన్ని ఒరిజినల్ సర్టిఫికేట్లతో కళాశాలకు రావాలని సూచించారు. పూర్తి వివరాలకు కళాశాలలో సంప్రదించాలన్నారు.



అక్షర విజేత NEWS
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
శనివారం జూన్ 8,2024

# స్కూల్ యూనిఫాములను విద్యార్థులకు సకాలంలో అందించాలి

## జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

స్కూల్ యూనిఫామ్ లను విద్యార్థులకు సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులచే తయారు చేయబడిన స్కూల్ యూనిఫామ్ (ఏకరూప దుస్తులు) లను జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలకు సంబంధించిన ప్రధానోపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లను మహిళా సంఘాలు మంచి నాణ్యత, డిజైన్ తో తయారు చేశారన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులను కలెక్టర్ అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లను సకాలంలో అందించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. స్కూల్ యూనిఫామ్ లలో మార్పులు చేర్పులు ఉంటే సరిచేయాలని ఆయన సూచించారు. జిల్లాలో యూనిఫామ్ ల తయారీకి కోటి 20 లక్షల రూపాయలు కుట్టు కూలి కింద ఖర్చు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 10 వ తేదిలోపు యూనిఫామ్ లు ఆయా బడులకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.యూనిఫామ్ ల పంపిణీలో జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి, అడిషనల్ డిఆర్డిఓ సరోజ, డిపిఎం లు రామ్ మూర్తి, నర్సింలు, జిల్లా మహిళా సమాఖ్య కార్యవర్గ సభ్యులు, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాత శిశు ఆసుపత్రి రోడ్డు బాగుచేయండి..



అక్షర విజేత జగిత్యాల టౌన్

జగిత్యాల ప్రభుత్వ మాతశిశు ఆసుపత్రి రోడ్డు గుంతలతో నరకంగా మరి ప్రయాణానికి ఇబ్బంది పడుతున్నారు. గర్భిణీలు, మహిళలు, రోగులు ఈ రోడ్డు వెంట వెల్లలంటేనే ఇబ్బందులు పడుతున్నారు.

అమ్మఒడి చేరే ప్రతి ఒక్కరు ఆలోచించవలసిన ముచ్చట

నవమాసాలు మోసి కనీ పెంచే మాతృ మూర్తులు ఎన్ని అవస్థలు పడుతూ మనకు జన్మనిస్తారో ప్రతి మనిషికి తెలుసు కానీ ఈ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవటం లేదు ఆ తల్లులు పడే ఆవేదన అర్థం చేసుకోవటం లేదు కలెక్టరెట్ కి వెళ్లే దారి సెంట్రల్ లైటింగ్ తో అన్ని హంగులు ఉన్న రోడ్డు వేస్తారు ఎవరో ఎప్పుడో ప్రయాణి0చి వైద్య కళాశాలకు మంచి రోడ్డు వేస్తారు. కానీ మనకు జన్మనిచ్చే తల్లులు ఎలా పోతే ఏంటి అన్నంటే వదిలేసారు రోడ్డును.జగిత్యాల మత శిశు దవాఖాన జిల్లాలో పెట్టింది పేరు కానీ.. వెళ్లే దారి మాత్రం పెద్ద పెద్ద గుంతలు ఒక చిన్న వాన పడితే ఇక అంతే సంగతి. రాత్రి అయితే రోడ్డుకు ఇరువైపులా ఆర్టీసీ బస్ లు నిలిపి కనీసం అంబులెన్స్ పోయే దారికూడా లేకుండా చేస్తున్నారు. ఇక రోడ్డును%శీ%డి దవాఖానకు పోయి వచ్చే ఆడవాళ్లు రాత్రి అయితేచీకటి, ఇరుకు రోడ్డుపై ఎవరు ఎలా వస్తారో ఏ వాహనం ఎక్కడ గుద్దివెల్లిపోతారో అని ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని నడక సాగిస్తున్నారు.

ప్రభుత్వ దావాఖానకు వెళ్లే రోడ్డును బాగు చేయడానికి ప్రభుత్వం వెంటనే స్పందించాలని పట్టణ వసూలు, రోగులు కోరుతున్నారు



# నస్తీపూర్ "రైతుల ప్రాణాలు రిస్కులో" ఉన్న హెల్ప్ చెయ్యని హెల్పర్ నవీన్

**రైతుల చేతులకు అందేంత ఎత్తులో విద్యుత్ సరఫరా కేబుల్ వైర్**

**పల్లె ప్రకృతి వనం దగ్గర ట్రాన్స్ఫార్మర్ బిగించడంలో అలసత్వం**

**ఎన్ని సార్లు రైతులు విన్నపించిన నిమ్మకి నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న వైనం**

**ఉన్నతాధికారులకు విన్నవించిన పట్టించుకోకుండా కాలయాపన**



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి

దేశానికి రైతే రాజు అంటారు. కానీ ఆ రాజుకు ఆపదవచ్చేటట్లు ఉంటె మాత్రం ఎవరు పట్టించు కోరు. రాజకీయ నాయకులు, అధికారులు మీటింగులలో ఊక దంపుడు ఉపన్యాసాలు ఇస్తూ ఉంటారు. కాని అదే రైతుకు ఇబ్బందులు వస్తే మాత్రం చెప్పులు అరిగేలా తిప్పిఎంచుకుంటారు. అది రాజకీయ నాయకులు అయిన సరే, ప్రభుత్వ అధికారులు అయినా సరే. మరి ఏ రైతుకు కష్టం వచ్చిందంటార, కష్టం కాదండి బాబు ప్రమాదం పొంచి ఉన్నాది. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని నస్తీపూర్ గ్రామ శివారులో విద్యుత్ కేబుల్ ఒకటి పంటపొలాల్లో వేలాడుతోంది. ఎవరైనా ప్రమాద వశాత్తు పట్టుకుంటే ప్రాణాలు గాల్లో కలిసేలా ఉన్నాయి. ఇట్టి విషయాన్ని ఎన్ని సార్లు స్థానిక విద్యుత్ లైన్ మెన్ నవీన్ కి విన్నవించిన పట్టించుకోవడం లేదని రైతులు విలేకరుల దృష్టికి తీసుక వచ్చారు. ప్రతి రోజు ప్రాణాలు బిగపట్టుకొని రైతులు పొలాల్లోకి పనిచెయ్యడానికి వెళుతున్నారు. కాని హెల్పర్ నవీన్ కి ఏమి పట్టనట్టుగ వ్యవహరిస్తున్నడని తెలిపారు. రైతులు ఎవరైనా పొరపాటున ఆ విద్యుత్ తీగలను పట్టుకుంటే క్షణాల్లో ప్రాణాలు గాల్లో కలుస్తాయని బిక్కుబిక్కుమంటూ పొలం పనులు చేస్తున్నారు. ఇదిలా ఉంటె గ్రామంలో పల్లెపకృతి వనం వద్ద ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ కి ఇంత వరకు కనెక్షన్ ఇవ్వడం లో హెల్పర్ నవీన్ నిర్లక్ష్యం వహిస్తున్నడని గ్రామస్తులు తెలిపారు. ఇట్టివిషయాన్ని విద్యుత్ ఉన్నతాధికారులకు విన్నవించిన ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. ఇప్పటికైనా విద్యుత్ ఉన్నతాధికారులు స్పందించి అధికారులు రైతులు ప్రమాదాల భారీ న పడకుండా తగు చర్యలు తీలుకోవాలని కోరారు. అలాగె గ్రామంలోని పల్లెపకృతి వనం వద్ద బిగించిన ట్రాన్స్ఫార్మర్ కి కనెక్షన్ ఇవ్వగలరని గ్రామాస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇట్టివిషయాన్ని హత్నూర మండల విద్యుత్ ఏఈ ని వివరణ కోరగా ఆ విషయం తమ దృష్టికి వచ్చిందని దానిని వీలైనంత త్వరగా మరమ్మత్తు చేస్తామని ఆయన తెలిపారు.



# అడ్మినిస్ట్రేటివ్ ఆఫ్ జస్టిస్ శిక్షణ పొందుటకు దరఖాస్తు చేసుకోవాలి

## వెనుకబడిన కులాల అభివృద్ధి అధికారి కే ఉపేందర్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

అడ్మినిస్ట్రేటివ్ ఆఫ్ జస్టిస్ శిక్షణ పొందుటకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని వెనుకబడిన కులాల అభివృద్ధి అధికారి కే. ఉపేందర్ తెలిపారు.

2024-25 సంవత్సరం అడ్మినిస్ట్రేటివ్ ఆఫ్ జస్టిస్ శిక్షణ పొందుటకు జిల్లాకు చెందిన లా గ్రాడ్యుయే ట్ పూర్తిచేసుకుని బీ.సీ. కులాలకు చెందిన అభ్యర్థులు జూన్ 25 తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 4 మంది అభ్యర్థులను ఎంపిక చేయబడుతుందని ఆయన తెలిపారు.

దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు రాష్ట్ర చట్టం కింద స్థాపించబడిన విశ్వవిద్యాలయం లేదా కేంద్ర విద్యాలయం గ్రాంట్స్ కమిషన్ గుర్తించిన విద్యా సంస్థల నుండి లా డిగ్రీ పొంది ఉండాలని ఆయన తెలిపారు. అభ్యర్థి వయసు జులై 23 నాటికి 23 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలని ఆయన తెలిపారు. అభ్యర్థి తల్లిదండ్రుల , సంరక్షకుల ఆదాయం గ్రామీణ ప్రాంతం వారికి ఒక లక్షా 50 వేలు, పట్టణ ప్రాంతం వారికి 2 లక్షల రూపాయలకు మించి ఉండరాదని ఆయన అన్నారు. అభ్యర్థులు గతంలో ఇటువంటి సౌకర్యం వినియోగించుకొని ఉండరాదని, బార్ కౌన్సిల్ లో తమ పేరు నమోదు చేసుకుని ఉండాలని ఆయన తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు మూడు సంవత్సరాల పాటు అడ్మినిస్ట్రేటివ్ ఆఫ్ జస్టిస్ లో శిక్షణ పొందాలని, ఈ మూడు సంవత్సరాలకు గాను ఆర్థిక సహాయం కల్పించబడుతుందని ఆయన తెలిపారు. శిక్షణ పొందు కాలంలో నెలకు వెయ్యి రూపాయల చొప్పున ఉపకార వేతనం చెల్లించబడుతుందని ఆయన అన్నారు. అడ్వకేట్ గా నమోదు చేసుకునేందుకు 585 రూపాయల రుసుమును చెల్లించబడుతుందని, అదేవిధంగా లా పుస్తకములు, ఫర్నిచర్ కొనుగోలుకు 3 వేల రూపాయలు చెల్లించబడుతుందని ఆయన అన్నారు. ఎంపిక చేయబడిన అభ్యర్థులు శిక్షణ కొరకు జిల్లా న్యాయస్థానంలోని ప్రభుత్వ న్యాయవాది, పబ్లిక్ ప్రాసిక్యూటర్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కు అనుబంధం చేయబడతారని ఆయన తెలిపారు. జూన్ 10 నుండి జిల్లా వెనుకబడిన కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో దరఖాస్తులు పొందవచ్చు అని ఆయన అన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్, స్థానిక, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రములు, లా డిగ్రీ ప్రొవిజినల్ తో పాటు కౌన్సిల్ కన్సాలిడేట్ ధ్రువీకరణ పత్రాలతో జూన్ 25వ తేదీలోగా వికారాబాద్ కలెక్టరేట్ లోని వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయంలో తమ దరఖాస్తుల సమర్పించాలని బిసిడిఓ కే.ఉపేందర్ తెలిపారు.

# ఏకరూప దుస్తులు పంపిణీ చేసిన ఎంపీడీవో



అక్షరవిజేత,చారకొండ:

చారకొండ మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎండి ఇసాక్ హుస్సేన్ శుక్రవారం మండలంలోని పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తులను సంబంధిత ఎంఈఓ శంకర్ నాయక్ కు పంపిణీ చేశారు.పాఠశాలలు ఈనెల 12 నుండి ప్రారంభం అవుతున్నాయని,కనక ఉపాధ్యాయులు,విద్యార్థులు పాఠశాలకు రావాలని తెలిపారు.కార్యక్రమంలో ఏపిఎం, సీసీ లు పాల్గొన్నారు.

# గద్వాల వైద్య సిబ్బంది స్పందన పట్ల రోగులను అడిగి తెలుసుకున్న సరితమ్మ...

**ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన....**

**జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ...**

**మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్.....**



అక్షర విజేత గద్వాల బ్యూరో:

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శకు వెళ్ళిన జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ... స్థానిక మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ తో కలిసి ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది.... అక్కడ వైద్య సిబ్బంది రిజిస్టర్ పట్టికను పరిశీలించి,రోగుల వివరాలను ఆసుపత్రి సుపర్ డెంట్ నవీన్ క్రాంతి ని సరితమ్మ అడిగి తెలుసుకున్నారు.... అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వస్తే డాక్టర్లు, సిబ్బంది పట్టించుకుంటున్నారా అంటూ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే రోగులను,గర్భిణి స్త్రీలను జెడ్పీ చైర్ పర్సన్ సరితమ్మ ఆప్యాయంగా మాట్లాడుతూ వివరాలు అడిగి తెలుసుకున్నారు... అనంతరం వార్డ్ లలో అడ్మిషన్ ఉన్న రోగులకు చికిత్స అందించడంలో వైద్య సిబ్బంది ఎలా స్పందిస్తూన్నారో,సమయానికి వైద్య సేవలు అందిస్తున్నారని రోగులను అడిగి తెలుసుకుని, వైద్య సిబ్బంది సమయం పాలన పాటిస్తూ,రోగులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సిబ్బందికి హెచ్చరించారు. అలాగే ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సంబంధించిన పూర్తి వివరాలు,సిబ్బందికి సంబంధించిన కాంట్రాక్టు ఏజెన్సీల వివరాలు అందజేయాలని జెడ్పీ చైర్ పర్సన్ సరితమ్మ సూపరిడెంట్ నవీన్ క్రాంతి కి తెలిపారు...

వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు టిపిసిసి సభ్యులు గంజిపేట్ శంకర్,మధుసూదన్ బాబు,కౌన్సిలర్ నరహరి గౌడ్,ఎల్లప్ప,మహ్మద్ ఇసాక్, డిటిడిసి నర్సింహులు, నాగేంద్ర యాదవ్, జమ్మిచేడు సురేష్,కొటేష్, ఆనంద్,కొత్త గణేష్,దినేష్, బి.ఆర్.ఇమ్మనేయిల్, సి.వై.అనిల్,కురవ శ్రీనివాసులు,కుమ్మరి నారాయణ,తిమ్మయ్య,జమ్మిచేడు రాము,రవి తదితరులు ఉన్నారు

# జిమ్ ఓనర్లకు పోలీసుల ఆధ్వర్యంలో కౌన్సిలింగ్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగనవార్ ఆదేశాల మేరకు నిజామాబాద్ డివిజన్ ఏసిపి రాజా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ సీఐ నరహరి, జిమ్ ఓనర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ పట్టణ సర్కిల్ పరిధిలోని జిమ్ ఓనర్లు హాజరయ్యారు. ఈ సందర్బంగా పట్టణ సిఐ నరహరి మాట్లాడుతూ జిమ్ నిర్వాహకులు తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, జిమ్ కు వచ్చేటువంటి వారు ఎవరు కూడా గ్యాంగులు ఏర్పాటు చేయకూడదని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని, మాదకద్రవ్యాల సమాచారం ఉన్నట్టయితే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ తో పాటుగా రెండవ, మూడవ, నాలుగవ పోలీస్ స్టేషన్ ల ఎస్సైలు రామ్, ప్రవీణ్ కుమార్, సంజీవ్, సిబ్బంది పాల్గొన్నారు

## విత్తనాలు తీసుకున్న రైతులకు బిల్లు తప్పనిసరి ఇవ్వాలి

**విత్తన డీలర్లతో వ్యవసాయ అధికారి సమావేశం**

**గడువు ముగిసిన విత్తనాలు అమ్మితే డీలర్ల లైసెన్స్ రద్దు**

**ఏవో చిన్న హుస్సేన్**




అక్షరవిజేత,చారకొండ: గ్రామాలలో ఎవరైనా ఇతరులు లైసెన్సు లేకుండా పత్తి విత్తనాలు అమ్మితే పోలీస్ వారికిగాని,సంభందిత వ్యవసాయశాఖ కుగాని సమాచారం అందించాలని ఎ ఓ చిన్నా హుస్సేన్ తెలిపారు.శుక్రవారం చారకొండ మండలం లోని విత్తన డీలర్లతో మండల వ్యవసాయధికారి చిన్న హుస్సేన్ సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా డీలర్ల తో మాట్లాడుతూ డీలర్లు తమవద్ద ఉన్న స్టాక్,ఎంతస్టాక్ రైతులకు అమ్మారు, ఇంకా ఎంత స్టాక్ అవసరం వంటి వివరాలు ఎఓ కి తెలియపర్చాలని అన్నారు. అదేవిదంగా డీలర్లు ఎన్ని విత్తన పాకెట్స్ రైతులకు అమ్మరో లాట్ నంబర్ వివరాలను పూర్తిగా తెలియపర్చలని,ప్రతిరోజూ స్టాక్ బోర్డు పై విత్తనాల వివరాలు,స్టాక్ బోర్డు పై ఉన్న వివరాలు సరిగ్గా ఉండాలని అన్నారు. డీలర్లు విత్తనాలు ఎక్కడి నుండి తెచ్చారో ఎ కంపనీ విత్తనాలు వాడుతున్నారు ఇన్వాయిస్ తప్పని సరిగా ఉండాలని తెలిపారు.గ్రామాలలో ఎవరైనా ఇతరులు పత్తి విత్తాలను అమ్మితే సంభందిత ఎస్ఐ కి గానీ,ఏఒ కి గాని సమాచారం అందించాలని,అదేవిదంగా డీలర్లు విత్తనాలను అధిక ధరలకు అమ్మితే చట్టపరమైన చర్యతీసుకుంటామని అన్నారు.ఈకార్యక్రమంలో మండలం లోని విత్తన డీలర్లు పాల్గొన్నారు.

## మహిళా మృతదేహం కలకలం



అక్షర విజేత , దేవరకొండ రూరల్ : దేవరకొండ పట్టణం వ్యవసాయ మార్కెట్ యార్డు మురికి కాలువలో గుర్తుతెలియని మహిళా మృతదేహం కలకలం రేపింది.అది హత్య నా లేక ఆత్మహత్య నా అనేది తెలియాల్సి ఉంది.మృతురాలి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సోమవారం నుండి యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 10వ తేదీ నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంటు ఎలక్షన్స్ సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం పార్లమెంటు ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

రాజీవ్ గాంధీ హనుమంతు ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంటు ఎలక్షన్స్ సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం పార్లమెంటు ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

## మిషన్ భగీరథ మరియు బడిబాట కార్యక్రమములపై అవగాహన సదస్సు



అక్షర విజేత,చొప్పదండి: చొప్పదండి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సమావేశ మందిరం లో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చిలుక రవీందర్ అధ్వర్యంలో మిషన్ భగీరథ పై ఇంటింటి సర్వే, బడిబాట కార్యక్రమము పై అవగాహన సధస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమాలను ఉద్దేశించి అధ్యక్షులు చిలుక రవీందర్ మాట్లాడుతూ.గత ప్రభుత్వం ప్రతి పల్లెకు,ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగు నీరందించాలనే సధుద్దేశంతో మిషన్ భగీరథ కార్యక్రమమును ఏర్పటు చేయడ%శ%జరిగింది.అంతేకాకుండా ప్రతి ఊరికి నీళ్ల ట్యాంకులను నిర్మించి,పైప్ లైన్లను వేయించి కోట్లాది రూపాయలనువెచ్చించింది.ప్రస్తుతం ప్రతి ఇంటికి నీరందుతుందా,కొత్త కనెక్షన్లు అవసరమున్నాయ అనే విషయమై గ్రామ కార్యదర్శుల నేతృత్వంలో ఇంటింటి సర్వే చేపట్టడంజరుగుతుంది.ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాలు,గ్రామాలలో ఈ నెల 10 వ తేది నుండి పది రోజుల్లో ఇంటింటి సర్వే పూర్తి చేసి సమగ్ర నివేదికను అందజేయవలసిందిగా సూచించడంజరిగింది.కార్యక్రమములో భాగంగా బడిబాట కార్యక్రమమును ఉద్దేశించి అధ్యక్షులు మాట్లాడుతు పిల్లల డ్రాపౌట్ లేకుండా బడి వయసు పిల్లలని ప్రయివేట్ స్కూల్స్ ల్లోకి వెళ్ళడానికి ప్రభావితులు కాకుండా ప్రభుత్వపాఠశాలకు,అంగన్వాడిలకు తీసుకువచ్చే దిశగా అడుగులు వేసేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగానిర్వహిస్తున్నది.బడిబయటపిల్లలని,నూతన%శ%గా బడిలో చేర్చే పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్చారని పిల్లలకు,వారి తల్లితండ్రుల కు అవగాహన కల్పిస్థూ ఈ కార్యక్రమాన్ని జూన్ 19 వరకు కొనసాగించాలనీ సూచించారు.ఈ కార్యక్రమములో ఎమ్ పి డి ఓ వేణుగోపాలరావు ,ఎం పి ఓ రాజగోపాలరెడ్డి ,ఎస్ బి ఎం వేణు ప్రసాద్ ,ఐ సి డి ఎస్ సూపర్వైజర్ రామాదేవి,ఇ జి ఎస్ ఇ.సి రాజు,అన్నీ గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు,అంగన్‌వాడీ టీచర్లు,ఆశావర్కర్లు,గ్రామైక్య సంగాల అధ్యక్షులు,ఆయా గ్రామ పంచాయతీ సిబ్బంది, మొదలగు వారు పాల్గొన్నారు.

## మురుగు కాలువల్లో యుద్ధప్రాతిపదికన పూడిక తొలగింపు పనులు చేపట్టాలి

**-వర్షపు జలాలు నిలువ ఉండకుండా ముందస్తు చర్యలు**
**-క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను పరిశీలించిన కలెక్టర్**



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : జిల్లా కేంద్రంలోని ప్రధాన ప్రాంతాలలో గల మురుగు కాలువల్లో వర్షపు జలాలు నిలువ ఉండకుండా పూడికతీత పనులను చేపట్టి పూర్తి స్థాయిలో వాటిని శుభ్రం చేయించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు కురిసినప్పుడు వర్షపు జలాలు మురుగు కాలువల్లోకి చేరి, పూడికతీత వల్ల ముందుకు వెళ్లే అవకాశం లేక నగరంలోని పలు ప్రాంతాలు జలమయంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో కలెక్టర్ శుక్రవారం నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్ తో కలిసి నగరంలోని పలు సమస్యాత్మక ప్రాంతాలను క్షేత్రస్థాయిలో సందర్శించి, డ్రైనేజీల స్థితిగతులను పరిశీలించారు. నిజామ్ కాలనీలోని డ్రైనేజీని, బోధన్ రోడ్ లోని రిలయన్స్ పెట్రోల్ బ్యాంకు సమీపంలో గల మురుగు కాల్వను, ఖిల్లా రోడ్ కు ఆనుకుని ఉన్న శ్రీనివాస్ కాలనీలోని డీ-54 కెనాల్ ను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. ప్రస్తుత వర్షాకాలంలో నగరంలోని ఏ ఒక్క ప్రాంతం కూడా జలమయంగా మారకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా మురుగుకాలువల్లో పేరుకుపోయిన పూడికతో పాటు చెత్తా, చెదారం తొలగింపజేయాలని, ఎక్కడ కూడా వర్షపు నీరు నిలువ ఉండకుండా ముందుకు ప్రవహించేలా డ్రైన్లను శుభ్రం చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. భారీ వర్షాలు కురియకముందే డీ-సిల్టింగ్ పనులను పూర్తి చేయించాలని సూచించారు. అవకాశం ఉన్నచోట జేసీబీ వంటి యంత్రాలను వినియోగించాలని, వీలుకాని చోట పారిశుధ్య కార్మికులచే శుభ్రం చేయించాలన్నారు. పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి, సకాలంలో పూర్తి చేసేలా పర్యవేక్షణ జరపాలన్నారు. ఇదివరకు వర్షాలు కురిసిన సమయాలలో వరద పరిస్థితి తలెత్తిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. డ్రైన్లలోకి చేరే వర్షపు జలాలు పూడిక కారణంగా ఎక్కడికక్కడ నిలిచిపోవడం వల్లే పలు ప్రాంతాలు జలమయంగా మారుతున్నాయన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు పూడికతీత పనులను పక్కాగా జరిపించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట నగరపాలక సంస్థ ఇంచార్జ్ ఈ.ఈ ఆనంద్ సాగర్, డీ.ఈ వాసుదేవ్, ఏ.ఈలు ఇనాయత్, రవి తదితరులు ఉన్నారు.

శివాజీనగర్ పాఠశాలలో పనుల పరిశీలన...

కాగా, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని శివాజీనగర్ లో గల ప్రభుత్వ ఉచ్చతర ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతున్న పనులను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం పరిశీలించారు. ఐదు తరగతుల వరకు కొనసాగుతున్న ఈ పాఠశాలలో తరగతి గదులను పరిశీలించి విద్యార్థులు సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. నీటి వసతిని పెంపొందించేందుకు వీలుగా చేపడుతున్న పనుల నాణ్యతను తనిఖీ చేశారు. మరో నాలుగు రోజులలో బడులు పునః ప్రారంభం కానున్న దృష్ట్యా పనులను వేగవంతంగా జరిపించాలని అధికారులను ఆదేశించారు. అత్యవసరంగా చేపట్టాల్సిన పనులను గుర్తించి, యుద్ధప్రాతిపదికన వాటిని పూర్తి చేయాలన్నారు. అనవసరమైన పనులను సైతం చేపట్టి నిధులను వృధా చేయరాదని, అలాంటి వాటికి బిల్లులు మంజూరు కావని స్పష్టం చేశారు. పాఠశాల ఆవరణను చక్కగా శుభ్రం చేయించి విద్యార్థులకు వివిధ రకాల ఆటలు ఆడుకునేందుకు క్రీడా మైదానంగా వినియోగించాలని, దీనివల్ల పాములు, ఇతర విష పురుగులు వంటి వాటి బెడద కూడా నివారించబడుతుందని అన్నారు. కలెక్టర్ వెంట ఈ.ఈ దేవిదాస్, ఏ.ఈ ఉదయ్ కిరణ్ తదితరులు ఉన్నారు.

## రాయలం అబ్బులు ఆధ్వర్యంలో వంటకాలవ పూడిక పనులు....

**ప్రతి మంచి పనిలో నా సహాయం ఉంటుంది...**

**మంచినీరు చెరువులోకెళ్లే పంట కాలవ లో పూడిక ...**

**కాలువ పూడిక పనులను పరిశీలించిన ఎమ్మెల్యే అంజిబాబు...**



అక్షరవిజేత,భీమవరం : భీమవరం లో జరిగే ప్రతి మంచి పనిలో నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజి బాబు) అన్నారు. రాయలం మంచినీరు చెరువులోకెళ్లే పంట కాలవను మాజీ సర్పంచ్ కోళ్ల రామచంద్రరావు ఆధ్వర్యంలో కాలువలో పూడిక చేశారు. పనులను ఎమ్మెల్యే అంజిబాబు పరిశీలించి వారితో మాట్లాడారు. భీమవరాన్ని మోడల్ నియోజక వర్గంగా అభివృద్ధి చేసుకుందామని, ప్రతిఒక్కరి సహకారం ఎంతో అవసరమని, ప్రతి అధికారి చిత్తశుద్ధితో పని చేయాలనీ అన్నారు. కార్యక్రమంలో సాగునీటి సంఘం మాజీ అధ్యక్షులు కోళ్ల సీతారాం, కోళ్ల నాగబాబు, మాజీ ఎంపీటీసీ వినాయక, సోమరాజు, పత్తి హరి, గ్యాస్ శీను, యర్రంశెట్టి శివకృష్ణ, నడింపల్లి శ్రీనివాసరాజు, డాక్టర్ బాబు, వీర మహిళలు తెలుగుదేశం జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆహార భద్రత దినోత్సవం సందర్భంగా

**అమ్మ, నాన్నల జ్ఞాపకార్థం బీద కుటుంబంనకు బియ్యం, నిత్యావసరం సరుకులు అందజేత**



అక్షరవిజేత, దేవరకొండ స్థానిక దేవరకొండలోసుభాషిణి అనంతరామ్ రిటైర్డ్ అమ్మ, నాన్న కీర్తిశేషులు గుండు బుచ్చమ్మ, బాలయ్యల జ్ఞాపకార్థం స్థానిక దేవరకొండ గంజి భోజనాల రామస్వామి బీద కుటంబమనకు 25 కిలోల బియ్యం నిత్యావసరం సరుకులు ఈ రోజు తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి అంకం చంద్రమౌళి, ఆడిటర్ వనం బుచ్చయ్య, జంపాల యాదగిరి, లతో కలిసి అందజేసినారు.ఈ సందర్బంగా శ సుభాషిణి అనంతరామ్ మాట్లాడుతూ మా పెన్షనర్స్ సేవాసదనం వారు మాకు ఈ సేవచేసే అవకాశం కల్పించినందులకు ధన్యవాదములు తెలియజేశారు సహాయం పొందిన గంజి రామస్వామి దాత సుభాషిణి కుటుంబంనకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలోఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్ గుమ్మడవెల్లి కోటయ్య,ముసిని వీరయ్య,పున్న వెంకటేష్ నేత తదితరులు పాల్గొన్నారు

## తాళం వేసిన ఇంట్లో చోరీ



అక్షర విజేత , దేవరకొండ రూరల్ : దేవరకొండ పట్టణం గాంధీనగర్ కి చెందిన కందే జగదీష్ ఇంట్లో గురువారం రాత్రి దొంగతనం జరిగింది. జగదీష్ 3 నెలల కిందట అమెరికా వెళ్లడంతో అతని సోదరుడు రామచంద్రం శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురువారం రాత్రి తాళం పగల కొట్టిన దొంగలు బీరువాలోని బట్టలు, వస్తువులను చిందర వందర చేసినట్లు, క్లూస్ టీం వేలిముద్రలను గుర్తిస్తున్నారు. 2 తులాల బంగారం, అర కిలో వెండి, 60 వేల నగదును దొంగిలించినట్లు బాధితులు పోలీసులకు వెల్లడించారు.బాధితుడి పిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేసి వివరాలు సేకరిస్తున్నామని సిఐ నరసింహులు తెలిపారు.

# కుల్విందర్ కౌర్ సస్పెన్షన్ రద్దు చేసి ఆయనపైకేసుఎత్తివేయాలి.



అక్షర విజేత:చింతలపూడి. ఢిల్లీలో జరిగిన చారిత్రక రైతాంగ ఉద్యమం 750 మంది అమరవీరుల త్యాగాల ఫలితంగా కార్పోరేట్లకు కొమ్ము కాసేమోడీ మూడునల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేసుకుంటున్నట్లు బహిరంగ క్షమాపణ చెప్పే పరిస్థితి వచ్చిందని అఖిల భారత కిసాన్ మహాసభ జాతీయ కార్యదర్శి డి.హరినాథ్ అన్నారు. చండీగఢ్ విమానాశ్రయంలో హిమాచల్ ప్రదేశ్ కి చెందిన బాలీవుడ్ నటి బిజెపి ఎంపీ కంగనా రనౌత్ రైతాంగ ఉద్యమ సందర్భంగా పేలిన ప్రేలాపనలు రైతాంగ ఉద్యమాన్ని దానిలో పాల్గొన్న మహిళలను కించపరిచేవిధంగా ఉన్నాయనే ఆగ్రహంతోనే సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ కుల్విందర్ కౌర్ చెంప దెబ్బ కొట్టటం జరిగిందని అది పెద్దనేరమేమీ కాదన్నారు. ఇలాంటి అవాకులు చవాకులు పేలే వారికి ఇదో హెచ్చరిక లాంటిదని హరినాథ్ అన్నారు.దేశ రక్షణకు పంజాబ్ హర్యానా ,ఉత్తర ప్రదేశ్ తదితర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో యువకులు సైన్యంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా చేరతారు. వారిలో దేశభక్తి మిన్నగా ఉంటుంది .. పంజాబ్ రాష్ట్రానికి చెందిన డీఎస్పీ రైతుఉద్యమాన్ని బలపరుస్తూ తృణప్రాయంగా ఉద్యోగానికి రాజీనామా చేసిన విషయాన్ని హరినాథ్ గుర్తు చేశారు.. కంగనా అహంకారంతో పంజాబ్ లో ఉగ్రవాదం పెరిగిపోతుందని ఆరోపణలు చేయటం సరైనది కాదన్నారు. కుల్విందర్ కౌర్ సస్పెన్షన్ రద్దు చేయాలని ఆమెపై పెట్టిన ఎఫ్ఐఆర్ రద్దు చేయాలని రైతు సంఘాలు ప్రజాస్వామ్య శక్తులు ఆమెకు అండగా పోరాడుతాయని డి హరినాథ్ తెలిపారు.

# 9న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష

**-అభ్యర్థుల హాల్ టికెట్ లను క్షుణ్ణంగా పరిశీలించాలి**

**-అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్**



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల హాల్ టిక్కెట్లను క్షుణ్ణంగా పరిశీలించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సంబంధిత అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం ఐడెంటిఫికేషన్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 09న ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల ప్రవేశ ద్వారం వద్ద అభ్యర్థుల హాల్ టిక్కెట్‌లను తనిఖీ చేయడానికి, నిర్దేశిత అభ్యర్థులు మాత్రమే ఎగ్జామ్ సెంటర్లోకి ప్రవేశిస్తున్నారని నిర్ధారించడానికి వీలుగా ప్రతి కేంద్రం వద్ద 50 మంది అభ్యర్థులకు ఒకరు చొప్పున ఐడెంటిఫికేషన్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. ఐడెంటిఫికేషన్ అధికారులు 9 వ తేదీన తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాల వద్దకు ఉదయం 7.00 గంటలకే చేరుకొని చీఫ్ సూపరింటెండెంట్‌కు రిపోర్ట్ చేయాలని సూచించారు. సీఎస్ లతో సమన్వయం ఏర్పర్చుకుని ప్రశాంత వాతావరణంలో సాఫీగా పరీక్ష నిర్వహణ కోసం అవసరమైన సహకారాన్ని అందించాలని హితవు పలికారు. ముఖ్యంగా నిజమైన అభ్యర్థులే పరీక్షకు హాజరవుతున్నారా లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. హాల్ టికెట్‌పై ఇటీవలి ఫోటో అతికించబడిందా లేదా అన్నది జాగ్రత్తగా గమనించాలన్నారు. ఒరిజినల్ ఐడి ప్రూఫ్ (ప్రభుత్వంచే జారీ చేయబడిన ఆధార్ కార్డ్, పాస్‌పోర్ట్, పాన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ మొదలైనవి) తనిఖీ చేసి, హాల్ టిక్కెట్‌తో సరిపోల్చాలని, వాస్తవ అభ్యర్థినే పరీక్షకు హాజరవుతున్నట్లు నిర్ధారించాల్సి ఉంటుందన్నారు. హాల్ టిక్కెట్‌పై ముద్రించిన ఫోటో అస్పష్టంగా ఉంటే, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ మార్గదర్శలకాలకు అనుగుణంగా వ్యవహరించాలని సూచించారు. పరీక్షా కేంద్రంలోకి చీఫ్ సూపరింటెండెంట్ మినహా మిగతా వారెవరూ సెల్ ఫోన్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలను తీసుకెళ్లడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఇన్విజిలేటర్లు, పరిశీలకులు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పరీక్షా కేంద్రం లోనికి ప్రవేశించే ముందు పరీక్షా కేంద్రం ప్రవేశ ద్వారం వద్దనే సిబ్బంది వద్ద తమ సెల్‌ఫోన్‌లను డిపాజిట్ చేయాలని, ఎవరైనా ఈ నిబంధనను అతిక్రమిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అభ్యర్థి ఎవరైనా సెల్ ఫోన్, బ్లూటూత్, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలను పరీక్షా కేంద్రం లోనికి తీసుకువెళ్లడానికి ప్రయత్నిస్తే, క్రిమినల్ కేసు బుక్ చేయడంతో పాటు డిబార్ చేయబడతారని తెలిపారు. ఈ సమావేశంలో ప్రాంతీయ సమన్వయకర్త రామ్మోహన్, డీఈఓ దుర్గాప్రసాద్, డీఐఈఓ రవికుమార్, విద్యాశాఖ పరీక్షల నియంత్రణ విభాగం సహాయ కమిషనర్ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారులతో మేయర్ సమీక్ష సమావేశం



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : నిజామాబాద్ మున్సిపల్ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో శుక్రవారం మున్సిపల్ కమీషనర్ మంద మకరంద్ తో కలసి రెవిన్యూ, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, సానిటేషన్ అధికారులు, సిబ్బందితో మేయర్ దండు నీతూకిరణ్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ముందస్తు నాలాల పూడికతీత పనులు వేగవంతం చేయాలని, త్రాగు నీరు కలుషితం కాకుండా లీకేజీలను గుర్తించి తక్షణమే మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. వర్షాలు అధికంగా కురిస్తే వర్షపు నీరు లోతట్టు ప్రాంతాలలో చేరకుండా నీటిని మళ్లించుటకు తాత్కాలిక నాళాలు ఏర్పాటు చేయాలని సూచించారు. నగర శివారు ప్రాంతాలలో వీధి దీపాలు (ఎల్.ఇ.డి) లైట్స్ ఏర్పాటు వేగవంతం చేయాలని, నగరంలో కొన్ని ప్రాంతాల్లో లైట్స్ 24గంటలు వెలుగుతున్నట్లు దృష్టికి వచ్చిందని, వాటి నిర్వహణ సక్రమంగా చూడాలని సూచించారు. ఎన్నికలకు ముందు ప్రారంభించిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని అన్నారు. వర్షాకాలంలో ప్రతి సంవత్సరం లాగే హరిత హారం కార్యక్రమానికి మొక్కలను సిద్ధం చేయాలని, పచ్చదనాన్ని పెంపొందించాలని అన్నారు. చేపడుతున్న అక్రమ కుళాయి కనెక్షన్ల సర్వే పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఓపెన్ జిమ్స్ అన్ని వాడుకలో ఉండే విధంగా ఏమైనా మరమ్మతులు ఉంటె తక్షణమే చేయించాలని, క్రీడా ప్రాంగణాలలో వసతులు ఏర్పాటు చేయాలని అన్నారు. శిథిలావస్థలో ఉన్న నిర్మాణాలను గుర్తించి ప్రమాదం జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. నగరంలో చెత్త నిర్వహణ ఆశించిన మేరకు జరగటం లేదని, పురోగతి సాధించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. వర్ష కాలంలో విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున నాళాలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, దోమల నివారణాలకు తగు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. డంపింగ్ యార్డ్ లో చేపడుతున్న బయో మైనింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని అన్నారు. నివాస యోగ్య అనుమతులు పొంది వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న భవనాలను గుర్తించి మున్సిపాలిటి పన్ను ఎగవేతదారులను గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని ఆధికారులను ఆదేశించారు. నిర్మాణాలు పూర్తైన ఇప్పటికి చాలా భవనాలకు ఇంటి పన్ను వసూళ్ళలో జాప్యం జరుగుతున్న విషయాన్ని అధికారులతో చర్చించారు. నగరంలో చాలా ప్రాంతాలలో అనుమతి లేకుండా తాత్కాలిక నిర్మాణాలు జరుగుతున్నాయని, వ్యాపారాలు నిర్వహిస్తున్నారని, వాటిపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పురోగతి గురించి చర్చించారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ శంకర్, ఆఫీస్ మేనేజర్ రెవిన్యూ అధికారి నరేందర్, టౌన్ ప్లానింగ్ ఆధికారులు సత్యనారాయణ, డిప్యూటీ ఇంజినీర్లు ఆనంద్ సాగర్, ముస్తాక్ అహ్మద్, టౌన్ ప్లానింగ్ అధికారులు ఇంజినీర్లు ఎంహెచ్ఓ సాజిద్ అలీ, రెవిన్యూ ఇన్స్పెక్టర్స్, సానిటరీ ఇన్స్పెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుంది ప్రధానోపాధ్యాయులు ఎల్ కుమారస్వామి




అక్షర విజేత న్యూస్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి.. ప్రభుత్వ ఆదేశానుసారం బడిబాట కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం మొట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ .కుమారస్వామి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం మెట్టుపల్లి గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని నాణ్యమైన విద్య అందుతుందని మా పాఠశాల యొక్క వసతుల గూర్చి ఎస్ఎస్సి లో 100% ఉత్తీర్ణత జాతీయస్థాయి పరీక్షలలో విజయం ఆటలలోను ఎన్సిసి లోను జాతీయస్థాయిలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారు అన్ని వసతులతో, ఉన్నత విలువలతో కూడిన విద్యను అందించుచున్నాము విద్యార్థుల యొక్క సర్వతో ముఖాభివృద్ధికి తోడు పడతామని ప్రతి ఇంటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రభుత్వ బడిలో చేరే విధంగా, బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడిలో నమోదు అగునట్లు7 వ, తరగతి పూర్తి చేసిన విద్యార్థుల ఇంటికి వెళ్లి అడ్మిషన్ చేయించనైనది.కావున మీ పిల్లలను మా పాఠశాలలో చేర్పించి విద్యార్థుల యొక్క సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడగలరని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి. నరసింహ స్వామి ,ఏ .సంపత్ కుమార్, బి .వీరయ్య డి .ఉమారాణి ,కే .రవీందర్, కే. శ్రీధర్ స్వామి ఎం .మధుసూదన్ ,జి .రాజయ్య, ప్రాథమికోన్నత పాఠశాల మెట్టుపల్లి ప్రధానోపాధ్యాయులు వి .విష్ణుమూర్తి, ఏ.రాజు ,దయానంద్, అంగన్వాడీ ఉపాధ్యాయులు, గ్రామ యువకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యువకులు మంచి మార్గాన్ని ఎంచుకోవాలి




అక్షర విజేత కృష్ణ కృష్ణ మండలకేంద్రంలోని రైతులు నకిలీ విత్తనాలు నాసిరకం ఎరువులు కొనరాదని, వ్యవసాయ అధికారులు సూచించిన మేలురకమైన విత్తనాలు కొనాలని విత్తనాలు కొన్న తర్వాత రసీదులు కంపల్సరీ ఉంచుకోవాలని ఎస్ఐ నవీద్ సూచించారు. అలాగే యువత మత్తు పదార్థాలు అయినా గంజాయి, డ్రగ్స్, మద్యం, గుడుంబా, గుట్కాలు మొదలగు వాటికి దూరంగా ఉండాలని వాటి వల్ల ఆరోగ్యాలు దెబ్బతిని ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుందని తెలిపారు మద్యం సేవించి వాహనాలు ఎవరుకూడా నడపకూడదని వాహనాల యొక్క నెంబర్ ప్లేట్లు సరిగ్గా రాయాలని ఎస్ఐ నవీద్ తెలిపారు

/

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

## బడీడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి

## ఎంఈఓ నీలకంఠం



అక్షరవిజేత, పాపన్నపేట ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని పాపన్నపేట మండల విద్యాధికారి నీలకంఠం తెలిపారు. ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, అధికారులు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటను పూర్తిగా విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పాపన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఎంఈఓ నీలకంఠం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను స్పష్టంగా వివరించి, ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఎంఈఓ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్ లు, రెండు జతల యూనిఫామ్ ల తో పాటు, మధ్యాహ్నం నాణ్యమైన భోజనాన్ని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు కృషి చేయాలని ఎంఈఓ నీలకంఠం సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో,తహసీల్దార్, స్థానిక ఎస్సై, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పిలు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యం -ఎంపీపీ అనసూర్య కనక రాములు



అక్షర విజేత కొండపాక నాయకులు అధికారులు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమని ఎంపీపీఅనసూయ కనక రాములు అన్నారు. మండల కేంద్రమైన కొండపాకలో ఐ ఓ సి భవనంలో ఎంపీపీ అధ్యక్షతనశు క్రవారంనాడు జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాయకులు అధికారులు సమన్వయంతో పనిచేస్తే గ్రామాల అభివృద్ధి చెందుతాయన్నారు .సమావేశంలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ ఎంపీఓ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సమావేశానికి ఎంపీ ఓ రాకపోవడం ఏంటని పలువురు ప్రశ్నించారు. సర్పంచులు లేకపోవడం వల్ల ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక అధికారులు సమయానుకూలంగా విధులను నిర్వహించి అభివృద్ధికి దోహదపడాలన్నారు. గ్రామాలలో సమస్యలు పరిష్కరించడంలో ప్రత్యేక అధికారులతో పాటు గ్రామ కార్యదర్శులు చొరవను పాలన్నారు. గ్రామాలలో సగంలో నిలిచిపోయిన పనులను పూర్తి చేయాలన్నారు. ఐఓసీ భవన నిర్మాణంలో అవకతవక జరిగినట్లు అనుమానాలు ఉన్నాయని వాటిపైన విచారణ చేయాలని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని దుద్దెడ. మర్పడగా. రాంపల్లి గ్రామాలలో అక్రమ వెంచర్లు వేలిచాయని వాటిపైన విచారణ చేసి అక్రమ పెంచర్లను తొలగించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో మంత్రి హరీష్ రావు పేరు చెప్పి అక్రమంగా వెంచర్లు ఏర్పాటు చేశారన్నారు . పలువురు నాయకులు మండలంలోని ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నారని అలాంటి ప్రభుత్వ భూములలో సైతం అక్రమ వెంచర్రు ఏర్పాటు చేశారని సభా దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో వెంకటేశ్వర్లు. తాహసిల్దార్ దిలీప్ నాయక్ .ఎంపీటీసీలు సాయిబాబా. ఆంజనేయులు. బాలాజీ .శ్రీనివాస్. లావణ్య. శిరీష తదితరులు పాల్గొన్నారు







## ఇంద్రజకు ఫార్మసి విభాగంలో డాక్టరేట్ ప్రధానం



అక్షర విజేత మరిపెడ:– మరిపెడ మండలం తాళ్లఊకల్ గ్రామానికి చెందిన ఇరుగు ఇంద్రజకు రాజస్థాన్ జెజెటియు యూనివర్సిటీ నుంచి ఫార్మసి విభాగంలో డాక్టరేట్ ప్రధానం చేసింది. ఖమ్మంలోని కాకాతీయ యూనివర్సిటీ అనుబంధ కళాశాల కెపిఎక్స్ ఫార్మసి కళాశాలలో గత 10 ఏళు ్లగా అసిస్టెంట్ ప్రొఫెసర్గా పనిచేస్తున్నారు. ఇంద్రజ డిజైన్ డెవలప్మెంట్, క్యారక్టరి సేషన్ ఆఫ్ ఓరల్ డిసింటెగ్రేషన్ టాబ్లెట్ డోనోపెజల్ హైడ్రోక్లోరైడ్ సెలేజిలైన్, సీతలోప్రం హైడ్రోక్లోరైడ్ అనే అంశంపై ఆ విభాగం డాక్టర్ ఖాజా మేహరాజ్ అబుకలామ్, డాక్టర్ రాజేష్ పర్యవేక్షణలో పీహెచ్ఎ పూర్తి చేశారు. ఇంద్రజను కుటుంబ సభ్యులైన ఇరుగు సోమయ్య, పార్టు, బిక్షం, మల్లయ్య, వీరన్న, వెంకన్న, పూర్ణచందర్, గణేష్, తప్పెట్ల ఉపేందర్, వెంకటరమణ, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు గుగ్గిళ్ళ పీరయ్య, రాష్ట్ర నాయకులు అనిల్. జిల్లా అధ్యక్షుడు శాగంటి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి, వంగూరి వెంకన్న, మిర్యాల శ్రీను, ఎల్లయ్య అభినందించారు.

## కుల గణన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి



అక్షరవిజేత, పాపన్నపేట
తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన కుల గణన చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరారు. జనాభాలో ప్రస్తుతం 42 శాతానికి పైగా బీసీలు ఉన్నారని, అందుకే కులగణన చేసిన తర్వాతనే ఎన్నికలను నిర్వహించాలని శశిధర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఎం సి హెచ్ ఆస్పత్రిలో నాణ్యమైన వైద్య చికిత్సలు అందించాలి.

**ఆస్పత్రి పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలి.**

**ఆస్పత్రి సూపర్ ఇండెంట్ పై ఎమ్మెల్యే గరం గరం.**



అక్షర విజేత.మెదక్
మెదక్ ఎం సి హెచ్ ఆస్పత్రిలో నాణ్యమైన వైద్య చికిత్సలు అందించాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సూచించారు. మెదక్ పట్టణంలోని ఎం సి హెచ్ ఆస్పత్రిని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రికి వచ్చే ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని ఎట్టి పరిస్థితిలో కూడా నిర్లక్ష్యం చేయవద్దని ఎం సి హెచ్ ఆస్పత్రి సూపర్డెంట్ కు ఆదేశాలు జారీ చేశారు.



## అంజన్న హుండీ ఆదాయం 1 కోటి 9 లక్షలు





అక్షర విజేత మల్యాల కొండగట్టు
తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామికి భక్తులు భక్తితో చెల్లించిన కానుకలను అధికారుల సమక్షంలో 7 వ తేదీ శుక్రవారం రోజున శ్రీ లలితా సేవా ట్రస్ట్ సభ్యులు 12 హుండీలు 34 రోజుల విప్పి లెక్కించగా 1,09,62,609 రూ నగదు,44 గ్రాముల మిశ్రమ బంగారం,3 కిలో 800 గ్రాముల మిశ్రమ వెండి,27 విదేశీ కరెన్సీ నోట్లను వచ్చినట్లుగా తెలిపారు.హుండీ లెక్కింపు లో ఉప కమిషనర్ దేవదాయ శాఖ సంజీవరెడ్డి(వరంగల్), కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్,ఏఈఓ అంజయ్య,సూపరిండెంట్లు శ్రీనివాస్ శర్మ, చంద్రశేఖర్,ఎఎస్పై శ్రీనివాస్,ఆలయ సిబ్బంది,శ్రీ లలితా సేవా ట్రస్ట్ సభ్యులు మరియు హోంగార్డ్స్ హుండీ లెక్కింపులో పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో పాఠశాలలు ప్రారంభం కావాలి జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే





అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:– 6 నుండి 14 ఏండ్ల లోపు బడీడు, బడిబయటి బాలలందరిని బడిలో చేర్పించడమే బడిబాట కార్యక్రమం ముఖ్య లక్ష్యమని కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు శుక్రవారం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం తక్కళ్లపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీతో కలిసి జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిబద్ధత శ్రమ వుంటే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి గొప్ప విజయాలను సాధించవచ్చని అన్నారు నేడు ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలల కంటే ధీటుగా మారాయని చెప్పారు నైపుణ్యం గల ఉపాధ్యాయులు మౌలిక వసతులు అన్నింటిలోనూ ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందాయని తెలిపారు ఉపాధ్యాయులు విద్యార్థులకు కేవలం విజ్ఞానాన్ని అందించడమే కాకుండా వారిలో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించాలని సూచించారు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వారిలో ఉన్న నైపుణ్యాలను సృజనాత్మకతను వెలికితీయాలని తెలిపారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అందరూ కలిసి సమన్వయంతో పనిచేస్తే విద్యార్థులకు మెరుగైన విద్యను అందించవచ్చని తెలిపారు తల్లిదండ్రులు కూడా పిల్లల విద్యలో భాగస్వామ్యం కావాలని ఏరోజు ఏం నేర్చుకున్నారనే విషయాలపై దృష్టిపెట్టాలని తెలిపారు పాఠశాలల్లో ప్రతి నెల పేరెంట్స్ టీచర్ మీటింగ్లను నిర్వహిస్తారని అందులో తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థుల ప్రగతిని గురించి తెలుసుకోవాలన్నారు బడిబాట కార్యక్రమాన్ని ఈనెల 19 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై బడిబయట ఉన్న పిల్లల్ని బడిలో చేర్పించాలని తెలిపారు పాఠశాలలు ప్రారంభమయ్యే రోజున విద్యార్థులకు సమరూప దుస్తులు, పుస్తకాలు, నోట్ బుక్కులు అందించేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన తాగునీరు, విద్యుత్తు టాయిలెట్లు చిన్నచిన్న మరమ్మతుల పనులు ప్రతి పాఠశాలలో 90 శాతం పూర్తయ్యాయని చెప్పారు మిగిలిన పనులను జూన్ 12లోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు విద్యార్థులకు అందించే సమరూప దుస్తుల పనులు కుట్టుమిషన్ కేంద్రాల్లో వేగంగా సాగుతున్నాయని చెప్పారు జూన్ 12న ప్రతి ప్రభుత్వ పాఠశాల పండుగ వాతావరణంలో ప్రారంభమవ్వాలని అన్నారుఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ మండల విద్యాశాఖ అధికారి ఇంజనీరింగ్ అధికారులు పలువురు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు.



అక్షర విజేత. మెదక్
మెదక్ జిల్లా కేంద్రంలోని ఎం సి హెచ్ ఆసుపత్రిని గురువారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ ఆకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లో గల పరికరాలు, శుభ్రత పరిశుభ్రత విషయంలో ఆయన అన్ని వార్డులు తిరిగారు. ఆస్పత్రిలో మరుగుదొడ్లు, ఆస్పత్రి చాలా శుభ్రంగా ఉండాలని ఆయన ఆసుపత్రి సూపరిండెంట్ కు ఆదేశాలు తయారు చేశారు. వచ్చేది వర్షాకాలం మలేరియా, డయేరియా తోపాటు రకరకాల రోగాలు వస్తాయని అందుకు ప్రజలకు తగునీటి విషయంలో ఆస్పత్రికి వచ్చిన వారికి అవగాహన కల్పించాలన్నారు.

## అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్ పై అవగాహన




అక్షర విజేత మల్యాల కొండగట్టు
మల్యాల మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో డిఎంహెచ్వో డాక్టర్ ఎన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్ మీద ఏఎన్ఎం లకు,ఆశలకు,అంగన్వాడీ సూపర్వైజర్లకు,అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ మాట్లాడుతు పెద్దలకు బీసీజీ వ్యాక్సిన్ అనేది టిబి వ్యాధి ని నివారించడానికి టీకా ను వేయడం జరుగుతుంది.ఆశాలు,అంగన్వాడీ కార్యకర్తలు సర్వే చేసి 18 సంవత్సరాలు దాటినా అందరికి బీసీ టీకా వేయించాకోవాలని సూచించారు. ఇట్టి ప్రోగ్రాం లోడిఎంహెచ్ఓ డాక్టర్ ఎన్ శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం మౌనిక,డాక్టర్ రాధ (పల్లె దావఖానా) మరియు హెల్త్ స్టాఫ్,అంగన్వాడి లు పాల్గొన్నారు.

## సేవరత్న అవార్డు అందుకున్న సందర్భంగా వివిధ సంఘాల నాయకులు ఘనంగా సన్మానం



అక్షరవిజేత, దేవరకొండ
సేవ రత్న జాతీయ అవార్డు –2024 గ్రహీత ఆర్ టి ఐ రాష్ట్ర అధ్యక్షులు కొర్ర. కిషన్ నాయక్ ను వివిధ సంఘాలు రాజకీయ పార్టీలా ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముద్దిగొండ ఎల్లేష్ మాదిగ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామావత్ రమేష్ నాయక్, గిరిజన ఉద్యోగ సంఘాల నాయకులు రవి నాయక్, రూపుల నాయక్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## బీడీ కమిషన్ పెరిగేందుకు కృషి చేసినందుకు సన్మానం



అక్షర విజేత మల్యాల కొండగట్టు
మల్యాల మండలం కేంద్రంలో శుక్రవారం ఎస్టే అండ్ ఎస్పి టేకేదార్ల సమావేశంలో టేక్ దారుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల వెంకన్న,జిల్లా ప్రెసిడెంట్ కృస మల్లారెడ్డికి బీడీ యాజమాన్యాలతో చర్చలు జరిపి బీడీ కమిషన్ 4.50 పైసలు పెరిగేందుకు కృషిచేసిన సందర్భంగా మల్యాల టేక్ దారులను అందరూ కలసి సన్మానించారు.

## ఔట్ సోర్సింగ్ స్టాప్ నర్సుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినోద్ పత్రం అందజేసిన నర్సులు.



అక్షర విజేత. మెదక్
మెదక్ నియోజకవర్గంలో ఔట్ సోర్సింగ్ స్టాఫ్ నర్సుల సమస్యలను పరిష్కరించాలని, అవుట్ సోర్సింగ్ లో విధులు నిర్వహిస్తున్న వారిని కాంట్రాక్టు బేసిక్ లో చేర్చాలని మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావును ఎం సి హెచ్ ఆసుపత్రిలో కలిసి విజ్ఞాపన పత్రాన్ని అందజేసిన నర్సులు



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

విజేత
శనివారం జూన్ 8,2024

## సిపిఎం నాయకుల్లారా ఖబర్దార్



అక్షర విజేత, కొమురవెల్లి:
మా నాయకుడు జనగామ డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పైన నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదు. సొంత డబ్బులతో స్థలాలనుకొని పాఠశాలలకు ఇచ్చిన చరిత్ర మా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ది, ఎమ్మెల్యేగా ఉన్నప్పటి నుండి ఇప్పటి వరకు ఈ ప్రాంతంలో అనేక అభివృద్ధి పనులు చేసి ఏ ఒక్కరోజు కూడా భూ ఆక్రమణలు గాని అవినీతి గాని పాల్పడకుండా నిస్వార్థంగా సేవ చేసిన ఘనత మా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ది, టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేర్యాల పెద్ద చెరువు మత్తడి స్థలాన్ని కబ్జా చేస్తే ముందుండి పోరాడి ఆ స్థలాన్ని తిరిగి అప్పగించడం జరిగింది. నేను నా వేచరేణి గ్రామంలో నా సొంత భూమిని గ్రామం కోసం దానం చేసిన చరిత్ర నాది. ఇప్పటికీ నేను ఎన్నో సేవా కార్యక్రమాల కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేసాను. నీలాగా పార్టీ పేరు చెప్పుకొని చందాలు వసూలు చేసుకుని బతికే వాన్ని కాదు. గతంలో కూడా మీరు నాపైన మా నాయకుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పైన చేసిన ఆరోపణలు ఏ ఒక్కదాన్ని కూడా మీరు నిరూపించలేకపోయారు. ప్రజల్లో మీ ఉనికిని కాపాడుకోవడానికి దిగజారి నిరాధారమైన చేస్తున్నారు. కొమురవెల్లి స్థలం విషయంలో మీరు చేస్తున్న విమర్శలు అర్థరహితం ఆధారాలు ఉంటే బయట పెట్టండి అంతేకానీ చౌకబారు విమర్శలు చేసి ప్రజల్లో చులకన కావద్దని హెచ్చరిస్తున్నాం. ఈ సమావేశంలో చేర్యాల పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ము రవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పుర్మ ఆగంరెడ్డి, ఆడెపు చంద్రయ్య, ముస్త్యాల కిష్టయ్య, కౌన్సిలర్ ముస్త్యాల యాదగిరి, దాసరి శ్రీకాంత్, బందెల మైపాల్ రెడ్డి, మెరుగు శ్రీనివాస్, సనాది భాస్కర్, లింగంపల్లి శ్రీనివాస్, రాగుల శ్రీనివాస్ రెడ్డి, బుడిగే రమేష్, వెంకటేష్, రాయకం ప్రభాకర్, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో 30 మందికి 14,600 వేల రూపాయలు జరిమాను

అక్షర విజేత సిద్దిపేట
సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ రామకృష్ణ, సిబ్బందితో గత కొన్ని రోజుల నుండి సిద్ధిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 30, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శుక్రవారం సిద్దిపేట అడిషనల్ జెఎఫ్సియం వి. శ్రావణి న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 30 మందికి ? 14,600/-వేల రూపాయల జరిమాన విధించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ రామకృష్ణ, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## రిటైర్డ్ సుప్రీం కోర్ట్ జడ్జి జస్టిస్ పినాక చంద్ర ఘోష్ ను మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి



అక్షర విజేత సిద్దిపేట

కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పై జ్యుడీషియరీ ఎంక్వయిరీ చేయడంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాలకు వెళుతూ స్వల్ప కాలం విరామం కోసం సిద్దిపేట హరిత మినర్వా హొటల్ లో ఆగిన రిటైర్డ్ సుప్రీం కోర్ట్ జడ్జి జస్టిస్ పినాక చంద్ర ఘోష్ ను జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి మర్యాదపూర్వకంగా కలిసి పూల గుచ్చాన్ని అందించి స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఈఎన్సీ హరిరాం అన్నారు.

## మెదక్ నియోజకవర్గంలో జబ్బు పడ్డ ప్రతి వ్యక్తికి వైద్యం ఉచితంగా అందాలి

### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

### మందుల కొరత లేకుండా చూడాలి

### అన్ని రకాల పరీక్షలు ప్రభుత్వ దవాఖానాలో చేయాలి

### సొంత ఖర్చులతో అంబులెన్స్ ఏర్పాటు



అక్షర విజేత. మెదక్
మెదక్ జిల్లా వైద్యాఅధికారుల సమీక్షా సమావేశంలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావుస్థానిక కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జిల్లా వైద్యాధికారులతో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తో సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్ మాట్లాడుతూ జిల్లాలో సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు.
వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు కట్టడి చేయాలని జిల్లా అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. నియోజకవర్గంలో జబ్బు పడ్డ ప్రతి వ్యక్తి ఉచితంగా వైద్యం అందాలన్నారు.
మలేరియా, డెంగీ ,టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు పొంచి ఉండే ప్రమాదం ఉన్నందున అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరీక్షలు జరిపించాలని అన్నారు.
తన సొంత నిధులతో జిల్లా ఆసుపత్రికి అంబులెన్స్ కేటాయిస్తానని అలాగే ప్రభుత్వం నుంచి వచ్చే అంబులెన్స్ కూడా త్వరలో ఇప్పిస్తానని తెలిపారు. మందులో అందుబాటులో ఉండాలని , అన్ని రకాల పరీక్షలు ప్రభుత్వ హాస్పిటల్ లో నిర్వహించాలన్నారు. ప్రతి ప్రభుత్వ హాస్పిటల్లో తాగునీటి ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు వానకాలం లో వ్యాధులు సడలకుండా అప్రమత్తంగా ఉండాలని జ్వరం లక్షణాలు లాంటివి కనబడితే ఆందోళన గురికాకుండా ప్రభుత్వ హాస్పిటల్ లో వైద్యం చేసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిసరాల శుభ్రత పాటించాలని కాచి చల్లార్చిన నీటి మాత్రమే తాగాలని తెలిపారు. ప్రజల్లో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. నియోజకవర్గంలో పెండింగ్ ఉన్న ఆరోగ్య కేంద్రాలను పూర్తి చేయాలన్నారు. మండలాలవారీగా వైద్యాధికారులతో ఆరోగ్య కేంద్రాల్లో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు.జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు మాట్లాడుతూ వానకాలం వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తం గా ఉండాలన్నారు. అల్పాహారం వేడి చేసిన భోజనం తీసుకోవాలన్నారు. నిలువ చేసిన పదార్థాలు బయట తినుబండాలకు దూరంగా ఉండి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి శ్రీరామ్, వైద్యులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా గ్రూప్ 1 ఫిలిమ్స్ పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి ఆదేశించారు



అక్షర విజేత సిద్దిపేట
గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణలో ఎలాంటి అవకతవకలు జరగ కుండా పగడ్బందీగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ మరియు గ్రూప్ 1 ఫిలిమ్స్ ఎగ్జామ్స్ జిల్లా నోడల్ అధికారి గరిమ అగ్రవాల్ ఆధ్వర్యంలో గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షల నిర్వహణ పై రూట్ అధికారులు, డిపార్ట్మెంటల్ అధికారులు మరియు ఐడెంటిఫికేషన్ అధికారులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ అధికారులనుద్దేశించి మాట్లాడుతూ టీజీపీఎస్సీ గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష 9వ తారీకు ఆదివారం ఉన్నందున రేపు శనివారం ఉదయంలోగా జిల్లాలో గల 21 పరీక్ష కేంద్రాలలో అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని అన్నారు. డిపార్ట్మెంట్ అధికారులు అన్ని పరీక్ష కేంద్రాలను సందర్శించి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాల ఏర్పాటు, పరీక్ష కేంద్రంలో రక్షణ ఏర్పాట్లు, విద్యుత్తు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, త్రాగునీరు తదితర ఏర్పాట్లను పరిశీలించి పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటిండెంట్ లకు తగు సూచనలు సలహాలు ఇవ్వాలని అన్నారు. రూట్ ఆఫీసర్లు ఇప్పటికే పరీక్ష పత్రాలను పరీక్ష కేంద్రాలకు చేరవేయడంపై మాక్ డ్రిల్ చేసినందున పరీక్ష రోజు ఉదయం 5:30 గంటలకే పరీక్ష మెటీరియల్ ఉన్న స్ట్రాంగ్ రూముకు వెళ్లి పరీక్ష సామాగ్రిని పైలట్ మరియు ఎస్కార్ట్ వాహనాలతో గట్టి పోలీస్ బందోబస్తుతో వెళ్లి పరీక్ష కేంద్రాల్లో చీఫ్ సూపరింటిండెంట్ కు అందించాలని అన్నారు. పరీక్ష అనంతరం మళ్లీ ఎస్కార్ట్ వాహనంతో స్ట్రాంగ్ రూమ్ కు పరీక్ష మెటీరియల్ ను చేరవేయాలని అన్నారు. ఐడెంటిఫికేషన్ అధికారులు పరీక్ష కేంద్రాల్లోకివచ్చే అభ్యర్థుల హాల్ టికెట్ ను అలాగే ఇతర గుర్తింపు కార్డులను పరిశీలించి లోపలికి పంపాలని అన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులను ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు మెయిన్ గేట్ వద్ద మరియు పరీక్ష హాల్ వద్ద క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపించాలని అన్నారు. పురుష అభ్యర్థులను మరియు మహిళా అభ్యర్థులను వేర్వేరుగా మహిళా మరియు పురుష సిబ్బంది తనిఖీ చేయాలని అన్నారు. బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు ఉదయం 9:30 గంటల నుండి పరీక్ష రాసే అభ్యర్థుల వేలిముద్రను బయోమెట్రిక్ ద్వారా రికార్డు చేస్తారని అన్నారు. జిల్లాలో మొత్తం 8223 మంది పరీక్ష రాయనుండగా వారిలో 13 మంది అంద దివ్యాంగ అభ్యర్థులు ఉన్నారని వారికి ఇంటర్మీడియట్ వరకు మాత్రమే చదివిన వారిని సహాయకులుగా నియమించి పరీక్ష రాయించాలని అన్నారు. పరీక్ష సమయం పూర్తయ్యేలోగా పరీక్ష కేంద్రం నుండి ఎవరు బయటకు వెళ్లడానికి వీలులేదని, పరీక్ష హాల్లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని అన్నారు. అభ్యర్థులు పరీక్ష రోజు పరీక్ష కేంద్రాలను గుర్తించడానికి హడావిడి పడతారని వీలైతే ఒకరోజు ముందుగానే పరీక్ష కేంద్రాలను చూసుకోవాలని పరీక్ష రాసే అభ్యర్థులకు సూచించారు.

## ఆగని అక్రమ రేషన్ బియ్యం దందా




అక్షర విజేత, మహాదేవపూర్:
భూపాలపల్లి జిల్లా కాటారం మహాదేవపూర్ మంథని ప్రాంతాలలో ప్రభుత్వం పేద ప్రజలకు అందించే రేషన్ బియ్యం ప్రజలకు అందకుండా పక్కదారి పట్టించే వారికి అడ్డు అదుపు లేకుండా పోయింది. ప్రభుత్వం ప్రజలకు రేషన్ బియ్యాన్ని అందిస్తూ ఉంటే అదే అదునుగా కొంతమంది దళారులు నిత్యం రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తూ అక్రమంగా వీటిని తరలిస్తున్నారు.,%ూా27ు%5022 నెంబర్ గల బొలెరో వాహనంలో నిత్యం గంగారం క్రాస్ నుండి విలాసాగర్ మీదుగా అన్నారం బ్యారేజీ నుండి అక్రమ రవాణా నిర్వహించడం జరుగుతుంది. ఇంత జరుగుతున్న అధికారుల స్పందన లేకపోవడంతో అధికారుల కనుసన్న లోని నడుస్తున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలాంటి అక్రమ రవాణా జరుపుతున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకొని రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## పిడుగుపాటుకు 5 గేదెలు మృతి



అక్షర విజేత పరిగి
వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్రం పరిధిలోని లింగన్న పల్లి గ్రామంలో శుక్రవారం రోజు మధ్యాహ్నం 3 గంటల సమయంలో పిడుగు పడి అలకుంట లాల్,తండ్రి ఎర్రన్న,వయసు 36 సంవత్సరాలు రైతు యొక్క 5 గేదెలు పిడుగుపాటుకు మృతి చెందడం జరిగింది.ఇట్టి గేదెల యొక్క విలువ సుమారు 5 లక్షల రూపాయలు ఉంటుందని ప్రభుత్వం స్పందించి రైతు లాలును ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది.

## అధిక సాంద్రత ప్రత్తి సాగుకు రైతులు ముందుకు రావాలి

### మండల వ్యసాయ అధికారి నాగేందర్ రెడ్డి



అక్షర విజేత గజ్వేల్ :-
అధిక సాంద్రత పద్ధతిలో లో పత్తి సాగు చేయడం వలన దిగుబడులు గణనీయంగా పెరుగుతున్నాయని మండల వ్యవసాయ ఆధికారి నాగేందర్ రెడ్డి తెలిపారు. ఈ పద్ధతిలోని వంగడాలు పంట కాలం తక్కువగా ఉండటం వల్ల కాయలు మరియు పూత తొందరగా రావడం జరుగుతుంది. తక్కువ రోజులలోనే 20 నుండి 30 వరకు కాయలు వస్తున్నాయి. మొక్కలు ఏపుగా పెరగకుండా మేపిక్వాట్ క్లోరైడ్ అనే మందును పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు.ఈ పద్ధతి ద్వారా సాగు చేస్తున్న రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఎకరాకు 25-30 కేజీ ల యూరియా 15 కిలోల పోటాష్ ఎరువులను వేసుకోవాలని సూచించారు. సాధారణంగా హైబ్రిడ్ వంగడాలను రైతులు ఎకరానికి 4938 మొక్కల నుండి 7407 మొక్కల సంఖ్య ఉండటం వలన మొక్కలు బాగా పెరగడం, పంటకాలం పెరగడం వల్ల తద్వారా గులాబి రంగు పురుగు ఉధృతి ఎక్కువ కావడం వలన ఆశించిన మేరకు రైతులకు దిగుబడి రావడం లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విష్ణు వర్ధన్, రజినీకాంత్ రైతులు రాశి ప్రతినిధి మనోజ్ గారు పాల్గొన్నారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
శనివారం జూన్ 8,2024

## పోలీసుల సహకారంతో కృత్రిమ కాలు



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
కొమురంభీం అసిఫాబాద్ జిల్లా బెజ్జూరు మండలంలోని ముంజంపల్లి గ్రామ వాసి ఆత్రం భుజంగారావు గత సంవత్సరం ప్రమాదవశాత్తు కాలును కోల్పోయారు. పోలీసులు మీకోసం ఈ కార్యక్రమంలో భాగంగా ఈనెల 6న బెజ్జూర్ ఎస్సై విక్రమ్ అతనికి జైపూర్ కృత్రిమ కాలు ఏర్పాటు చేశారు శుక్రవారం భుజంగారావు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ముంజంపల్లి గ్రామస్తులు డబ్బుల రమేష్ ఋషి, పోలీసు సిబ్బంది విజయ్, మహేష్, శంకర్ లు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠ్య పుస్తకాల పంపిణీ



అక్షర విజేత మరిపెడ:-
ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని మండలానికి చెందిన సిఆర్పి దోమల సత్య శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని విద్యావనరుల కేంద్రం నుండి పలు ప్రభుత్వ పాఠశాలలకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునః ప్రారంభమయ్యే జూన్ పన్నెండు నాడే ప్రతి విద్యార్థికి పాఠ్య పుస్తకాలను అందించాలనే లక్ష్యంతో ప్రతి ప్రభుత్వ పాఠశాలకు పుస్తకాలను చేరవేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో నిపుణులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య అందించబడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలతో పాటు మధ్యాహ్న భోజనం, యూనిఫారంలు ప్రభుత్వం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఇలియట్ ప్రేమ్ కుమార్, సీఆర్పీలు బంగారి, జానకిరామ్,హుస్సేన్,నరేష్,బాలు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ ప్రధాన పంప్ హౌస్ మహ్మదాపూర్ సబ్ స్టేషన్ మరమ్మత్తులు

అక్షర విజేత సిద్దిపేట
మిషన్ భగీరథ ప్రధాన పంప్ హౌస్ మహ్మదాపూర్ సబ్ స్టేషన్ మరమ్మత్తులు పనులు కారణంగా జూన్ 8 ఉదయం 08:00 గంటల నుండి సాయంత్రం 08:00 మరియు తేదీ జూన్ 9 ఉదయం 08:00 గంటల నుండి సాయంత్రం 04:00 రెండు రోజులు నీటి సరఫరా అంతరయం కలుగును.

హుజురాబాద్ మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.రామ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గంలోని మండలాలలో నీటి సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆయన తెలిపారు బెజ్జంకి మండలం.కోహెడ మండలం.హుస్నాబాద్ మండలం.
అక్కన్నపేట మండలం.నీటి సరఫరా నిలిపివేయబడును కావున ఆయా మండలాల ప్రజలు సహకరించాలాని ఆయన కోరారు.

## బాధ్యతలు స్వీకరించిన రేవయ్య



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని తుంగెడ గ్రామానికి చెందిన దళిత యువకుడు డోంగ్రే రేవయ్య 2022-23 సివిల్ సర్వీస్ బ్యాచులో దేశ వ్యాప్తంగా 410వ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మహారాష్ట్రలోని వార్ధా తాలూకాలో అదనపు పాలనాధికారిగా బాధ్యతలు స్వీకరించారు దీంతో తన కుటుంబ సభ్యులు బంధువులు ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు

## అమ్మ ఆదర్శ పాఠశాలల చేపట్టిన పనులను ఈనెల 20వ తేదీలోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి





అక్షర విజేత సిద్దిపేట
అమ్మ ఆదర్శ పాఠశాలల కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన పనులను ఈనెల 20వ తేదీలోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు ఈడబ్ల్యుఐడీసీ ఇంజనీర్లు మరియు విద్యాశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు అమ్మ ఆదర్శ పాఠశాలల కార్యక్రమం కింద జిల్లాలో 814 పాఠశాలలలో విద్యుత్, తరగతి గదులు, మరుగుదొడ్లు, కిషన్ షెడ్లు మరియు ప్రహరీ గోడల మరమత్తు పనులను చేపట్టడం జరిగిందని అన్నారు. పాఠశాలలు పునః ప్రారంభం కావడానికి ఇంకా 5 రోజుల సమయం మాత్రమే ఉన్నా ఇప్పటికీ 176 పాఠశాలలలో నిర్మాణ పనులు పూర్తయి మిగతా పాఠశాలలలో చేపట్టిన పనులు కాకపోవడంపై పంచాయతీరాజ్ మరియు ఈడబ్ల్యూఐడిసి ఇంజనీరింగ్ అధికారులపై అసహనం వ్యక్తం చేసి నిర్మాణం చివరి దశలో ఉన్న పాఠశాలలలో రంగులు పూర్తిచేసి 12 లోగా అందించాలని అలాగే మిగతా పాఠశాలలో ఈనెల 20వ తేదీలోగా 100% పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు పూర్తి చేయని అధికారులపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. విద్యార్థులు సౌకర్యవంతంగా చదువుకునేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. 32 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో పనులు చేపట్టగా ఇప్పటికీ 8 కోట్ల రూపాయలను చెల్లించడం జరిగిందని అన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో పనులు చేపట్టి నిర్మాణ ప్రగతి సరిగా లేని పాఠశాలలను మరియు అసలే పనులు ప్రారంభించని పాఠశాలలను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారితో కలిసి సందర్శించి త్వరగా నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు. సోమవారం అన్ని మండలాల్లో ఎంపీడీవోలు, ఎంఈఓ లు, పంచాయతీరాజ్ ఇంజనీర్లు, ఐకెపి వివోలు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించి పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఇఇలు, డిఇలు, ఎఇలు, ఈడబ్ల్యూఐడిసి ఇఇ, విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ముఠా దోచుకున్న రూ. 8 లక్షల కోట్లు కక్కిస్తాం: ప్రత్తిపాటి



అక్షర విజేత చిలకలూరిపేట
ఒక్కఛాన్స్ అంటూ వచ్చి అయిదేళ్లలో 8 లక్షల కోట్ల రూపాయలకు పైగా దోచేసిన వైకాపా దోపిడీ మొత్తాన్ని తిరిగి కక్కిస్తామని స్పష్టం చేశారు మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ల్యాండ్,శాండ్, వైన్, మైన్, గంజాయి, డ్రగ్స్, ఎర్రచందనం, సహా అనేక రూపాల్లో జగన్ ముఠా ప్రజాధనాన్ని కొల్లగొట్టిందన్నారాయన. అందుకు సంబంధించి లెక్కలు తేల్చే పని కొత్తప్రభుత్వ కొలువుదీరగానే మొదలవుతుందని తెలిపారు. చిలకలూరిపేట నుంచి అద్భుత విజయం సాధించిన ప్రత్తిపాటికి శుక్రవారం కూడా ప్రజాభిమానం పోటెత్తింది. ఆయనకు అభినందనలు తెలపడానికి తరలివచ్చిన జనసందోహంతో చిలకలూరిపేటలోని ప్రత్తిపాటి నివాస ప్రాంగణం కిటకిటలాడింది. తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలు అందజేశారు. పూలమాలలు వేసి అభినందనలతో ముంచెత్తారు. మున్సిపల్ కమిషనర్ గోవిందరాజులు, డీఈ రమణ, ఏఈ శ్రీనివాసరావు, మెప్మా ఆర్పీలు, నాదెండ్ల, యడ్లపాడు పోలీస్‌స్టేషన్ల ఎస్సైలు ప్రత్తిపాటిని మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడిన ప్రత్తిపాటి వైకాపా రూ. 8లక్షల దోపిడీపై ప్రతిపక్షం లోనే ఉండగానే పూర్తి వివరాలతో తెలుగుదేశం పార్టీ తరఫున ఛార్జ్‌షీట్ విడుదల చేశామని గుర్తు చేశారు. జే-బ్రాండ్స్ మద్యం కమీషన్ల రూపంలోనే లక్ష కోట్లకు పైగా దండుకున్నట్లు అనుమానాలు ఉన్నాయని, దానికి సంబంధించి నిగ్గుతేల్చే పని సీఐడీ ద్వారాఇప్పటికే ప్రారంభమైందన్నారు. దాని తర్వాత రూ. లక్ష కోట్ల విలువైన అసైన్డ్ భూముల కుంభకోణం ఉందని, దానిలో వైకాపా నేతల నుంచి కొంతమంది సీనియర్ అధికారుల పాత్రపైనా విచారణలు తప్పవన్నారు ప్రత్తిపాటి. జగన్ బినామీ సంస్థ ఇండోసోల్ కుంభోణం, విద్యుత్ ఒప్పందాలు, టీడీఆర్ బాండ్లలో గోల్‌మాల్ ద్వారా కూడా వేల కోట్లు దోచేశారని ఆయన ఆరోపించారు. విశాఖభూముల కుంభకోణం మరో రూ.40వేల కోట్ల వరకు లెక్క తేలుతోందన్నారు. వీటన్నింటిలో ప్రమేయం ఉన్న వైకాపా నాయకులు, అధికా రులు తప్పక చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటందన్నారు ప్రత్తిపాటి పుల్లారావు.

## మత్స్యకారుల పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా ఎన్.వెంకటయ్య,ఉపాధ్యక్షుడిగా ఎస్.వెంకటయ్య



అక్షర విజేత వీపనగండ్ల:
వీపనగండ్ల మండల కేంద్రంలో మత్స్యకారుల పారిశ్రామిక సహకార ఎన్నికలకు మే 21 న నోటిఫికేషన్ ఎన్నికల అధికారి శ్రీనివాసులు విడుదల చేశారు. జూన్ 6 న జరిగిన సహకార సంఘ ఎన్నికలలో డైరెక్టర్లుగా వీపనగండ్ల గ్రామానికి చెందిన సి. ఈదన్న, అనుకులి నరసింహ, గోపాల్ దిన్నె గ్రామానికి చెందిన ఎన్. కురుమూర్తి, ఆర్.మౌలాలి పోటీ ద్వారా ఎన్నుకోగా, కల్వరాల గ్రామానికి చెందిన ఎస్. గంగమ్మ, ఆర్. బుడ్డమ్మ ఏకగ్రీవంగా డైరెక్టర్లుగా ఎన్నుకోవడం జరిగింది. మత్స్య సహకార సంఘ డైరెక్టర్లు అందరూ కలిసి మత్స్యకారుల పారిశ్రామిక సహకార సంఘ అధ్యక్షుడిగా నక్క వెంకటయ్య, ఉపాధ్యక్షులుగా సంఘనమోని వెంకటయ్య, కార్యదర్శిగా చాపల సాయిబాబా లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినట్టుగా ఎన్నికల అధికారి శ్రీనివాసులు ధ్రువీకరించారు. అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శిగా ఎన్నికైన సభ్యులకు తోటి మత్స్యకారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొండా విశ్వ రెడ్డి కుటుంబ సభ్యులతో అందెల అన్ని వర్గాల ఆదరణతోనే భారీ మేజార్టీ వచ్చింది.



అక్షర విజేత మహేశ్వరం
చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి భారీ విజయం వెనుక అన్ని వర్గాల ప్రజలు, అన్ని పార్టీల మద్దతు లభించిందన్నారు మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్. రాత్రి బీజేపీ నాయకులు కంకణాల శ్రీధర్ రెడ్డి ఇచ్చిన విందులో కొండా దంపతులతో కలిసి శ్రీరాములు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేవీఆర్ సహా సతీమణి సంగీతారెడ్డిని ఘనంగా సన్మానించారు మణికొండవాసులు.కేంద్ర నాయకత్వం ఏ బాధ్యతలు అప్పగించినా... శిరసావహిస్తానని కేవీఆర్ అన్నారు.చేవేళ్ల పార్లమెంటులో కమలం జెండా ఎగరేయటంతో భవిష్యత్ లో జరిగే అన్ని ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతుందని జోస్యం చెప్పారు అందెల శ్రీరాములు యాదవ్. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కన్వీనర్ దేవేందర్ రెడ్డి, బడంగ్ పేట కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి సహా పలువురు నేతలు పాల్గొన్నారు.

## గాలి వారి గూడెం గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ “బడిబాట”



అక్షర విజేత మరిపెడ:-
ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గాలివారిగూడెం గ్రామంలో ఇల్లు ఇల్లు తిరుగుతూ కరపత్రాలు పంచుతూ ప్రభుత్వ పాఠశాలల ఎన్నో అవకాశాలను ప్రభుత్వం కల్పించిందని ,అందుకోసమే పిల్లల్ని మన ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గాలివారి గూడెం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.మురళీధర్ ప్రచారం చేయడం జరిగింది.ఒకటవ తరగతి నుండి ఏడవవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం లో బోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచితంగా రెండు జతల స్కూల్ యూనిఫార్మ్స్, సన్న బియ్యంతో కూడిన మధ్యాహ్న భోజన వసతి ,వారానికి మూడు కోడిగుడ్లు, ఆకర్షణీయమైన తరగతి గదులు, ఆట స్థలము, సురక్షితమైన మంచినీటి వసతి, పరిశుభ్రమైన టాయిలెట్స్, ఇలాంటి సౌకర్యాలు గల మన ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలందరినీ చదివించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.వెంకన్న,యస్కే.ఫైజుద్దీన్,జి.బాలు, లింగాల మహేష్ గౌడ్, అంగన్ వాడీ టీచర్లు రాములమ్మ,సుధ,అనిత,అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ యువ నాయకుడి పుట్టినరోజు వేడుకలు



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:–
కొమురం భీం ఆసిఫాబాద్ రెబ్బెన మండలం తుంగెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పుదరి హరీష్ పుట్టినరోజును పురస్కరించుకొని కుమురంభీం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు కేక్ కట్ చేపించి హరీష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు మండల అధ్యక్షుడు లావుడ్యా రమేష్ జువ్వాజీ అనిల్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గం దేవాజీ,సీనియర్ నేత,గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు మోడెం సుదర్శన్ గౌడ్,మాజీ సర్పంచ్ లు గంటుమేర,చెన్న సోమశేఖర్ నాయకులు మోడెం చిరంజీవి గౌడ్ ఇగురపు రవి రామన్న,బి ఆర్ ఎస్ నాయకుడు అజయ్ జైస్వాల్ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారులి

**వకీల్ సాబ్ రఘునందన్ రావు గెలుపు పై హర్షం వ్యక్తం చేసిన**

**చిలప్ చెడ్ బిజెపి ప్రధాన కార్యదర్శి ముకుందం సంతోష్**

అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
మెదక్ ఎంపి గ రఘునందన్ రావు గెలుపు పై చిలప్ చెడ్ బిజెపి ప్రధాన కార్యదర్శి ముకుందం సంతోష్ హర్షం వ్యక్తం చేశారు. ఒక్క రూపాయి పంచ కుండా ప్రచారం చేయకుండా నే ప్రజలు బిజెపి పార్టీ ని హక్కున చేర్చుకొని గెలిపించారని అన్నారు. ప్రజలు బిజెపి వెనక ఉన్నారనే విశ్వాసాన్ని ఆయన వ్యక్త పరిచారు. కాంగ్రెస్ బిఆరెస్ ఎన్ని డబ్బులు పంచిన ప్రజలు మాత్రం బిజెపి వైపే మొగ్గారని ఆయన తెలిపారు. రఘునందన్ రావు ఒక వకీలు గ టీవీ డిబేట్ లలొ ప్రశ్నించే గొంతుక అందరికి సుపరిచితమే అని అన్నారు. వ్యక్తిగత చారిష్మా, మోడీ మానియా పని చేసిందని సంతోసించారు. దానికి తోడు అయోధ్యలో రామమందిర నిర్మాణం అయినప్పుడు రాముడి అక్షింతలు పేరుతో చేపట్టిన కార్యక్రమం హిందూ సమాజాన్ని కదిలించి బిజెపి అభ్యర్థి గెలిచేలా చేసిందని చెప్పారు. గ్రామమాల్లో కార్యకర్తలు లేకున్నా ప్రజలు సెంటిమెంటు తొ స్వచందంగ ఓట్లు వేశారన్నారు. ప్రజలు బిజెపి నాయకులు ఎవరు తమను అడగకున్న ఓట్లు వేశారన్నారు. ఇక దేశం లొ మోడీ పాలనను ప్రజలు మరోసారి నమ్మారని పునరుద్ఘటించారు. దేశంలో ఢిల్లీ నుండి గల్లీ వరకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు కూడా బిజెపి అబ్యర్థి గెలిచేందుకు తోడ్పాటు అందించాయని సంతోషం వ్యక్తం చేశారు. స్వచ్ఛ భారత్ లాంటి పథకాలు, జాతీయ రహదారుల ఏర్పాటు, వందరోజుల పని వంటి పథకాలు కూడా ప్రజల్లోకి వెళ్లాయని దానితోనే దేశంలో 3 వ సారి బిజెపి అధికారంలోకి వచ్చిందని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ పాలనలో దేశం మరో 5 ఏండ్లు సుభిక్షంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పోడు రైతుల ఆందోళన

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:–
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం కడంబ గ్రామం వద్ద పోడురైతుల ఆందోళన
40సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూములను ఫారెస్ట్ అధికారులు లాక్కుంటున్నారని ఆందోళన
ఐదు గురిపై కేసు చేశామని రెంజ్ ఆఫీస్ కి రావాలని ఐదుగురు రావాలని భయబ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపణ

## ఏకరూప దుస్తులు పంపిణీ చేసిన ఎంపీడీవో



అక్షరవిజేత,చారకొండ:
చారకొండ మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎండి ఇసాక్ హుస్సేన్ శుక్రవారం మండలంలోని పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తులను సంబంధిత ఎంఈఓ శంకర్ నాయక్ కు పంపిణీ చేశారు.పాఠశాలలు ఈనెల 12 నుండి ప్రారంభం అవుతున్నాయని,కనక ఉపాధ్యాయులు,విద్యార్థులు పాఠశాలకు రావాలని తెలిపారు.కార్యక్రమంలో ఏపిఎం, సీసీ లు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో పాములతో రైతన్నలు జరభద్రం...?

**అప్రమత్తంగా ఉండాలంటున్న నిపుణులు**

**పొలం పనుల్లో జాగ్రత్తలు తప్పనిసరి**

**నాటు వైద్యంతో ప్రాణాలకు ముప్పని వైద్యుల హెచ్చరిక**

**డాక్టర్ గుగులోతు రవి నాయక్**



అక్షర విజేత మరిపెడ:–
మరిపెడ మండలం జెండాల తండా గ్రామానికి చెందిన భూక్యా రెడ్యానాయక్ 37 సంవత్సరాలు శుక్రవారం కట్ల పాము కాటుకు గురైన వెంటనే మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొని రావడం జరిగింది. డాక్టర్ రవి పరీక్షించి వైద్యం అందించి మెరుగైన వైద్యం కోసం జిల్లా హాస్పిటల్ రిఫర్ చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైంది రెండు మూడు రోజుల్లో రుతుపవనాలు వచ్చే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే అక్కడక్కడా వానలు కురుస్తుండడంతో రైతులు పొలం పనుల్లో బిజీ అయ్యారు. వర్షాకాలంలో పాముల బెడద అధికంగా ఉంటుంది. జూన్, జూలై నెలల్లో పాములు తమ ఆవాసాలను విడిచి బయటకు వస్తుంటాయి. బొరియల్లో ఉండే పాములు ఆహారం కోసం పొలం గట్లు, పొదల వెంట సంచరిస్తుంటాయి. వీటిని గమనించక పలువురు పాము కాటుకు గురవుతుంటారు. వానాకాలం సాగుకు సిద్ధమవుతున్న సమయంలో పాములు బయటకు రావడంతో రైతులు, వ్యవసాయ కూలీలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ప్రతి ఏటా పాముకాటుకు గురై ఎంతో మంది మృత్యువాత పడుతున్నారు. ఈ నేపథ్యంలో అన్నదాతలు ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాత్రి వేళల్లో నివాస ప్రాంతాల్లో సంచరిస్తూ ఇండ్లలోకి ప్రవేశిస్తాయి. జిల్లాలో విష సర్పాల సంఖ్య చాలా తక్కువ. కాటు వేసిన పాము విష పూరితమైందో కాదో తెలుసుకోవాలి.

**విష సర్పాలు రెండు రకాలు**

మొదటిది న్యూరోటాక్సిల్ రకం నాగు పాము, కట్ల పాము, రెండో రకం హిమోటాక్సిన్ దీని విషం కాటేసిన పదిహేను నిమిషాల్లో ప్రభావం చూపెడుతుంది. అంటే రక్తపింజర పాము. న్యూరోటాక్సిల్‌తో నోటి ద్వారా నురుగు వచ్చి శ్వాస ఆడక మృతి చెందే ప్రమాదం ఉంది. ఇది గుండెపై ప్రభావం చూపి నాడీ వ్యవస్థను దెబ్బతీస్తుంది. దీని విషం కాటేసిన రెండు గంటల తరువాత శరీరంపై ప్రభావం చూపుతుంది. హిమోటాక్సిన్‌తో రక్తనాళాల కణాల్లో కణజాలం నశించి కాటు పడిన భాగంలో వాపు వస్తుంది. కాటేసింది ఎలాంటి పాము తెలుసుకుంటే చికిత్స చాలా సులభం. పక్క పక్కన రెండు దంతాలతో కాటే వేస్తే అది కచ్చితంగా విష సర్పమే. ఎటువంటి పాము కాటే సినా ఆసుపత్రుల్లో చికిత్సలు అందిస్తారు. తీవ్రతను బట్టి ఇంజక్షన్ వేస్తారు. యాంటీ స్నేక్ వీనం, యాంటీ పాలి వీనం అనే రెండు రకాల మందులు ఉంటాయి. హిమోటాక్సిన్‌తో రక్తనాళాల కణాల్లో కణజాలం నశించి కాటు పడిన భాగంలో వాపు వస్తుంది. కాటేసింది ఎలాంటి పాము తెలుసుకుంటే చికిత్స చాలా సులభం. పక్క పక్కన రెండు దంతాలతో కాటే వేస్తే అది కచ్చితంగా విష సర్పమే. ఎటువంటి పాము కాటే సినా ఆసుపత్రుల్లో చికిత్సలు అందిస్తారు. తీవ్రతను బట్టి ఇంజక్షన్ వేస్తారు. యాంటీ స్నేక్ వీనం, యాంటీ పాలి వీనం అనే రెండు రకాల మందులు ఉంటాయి.

**ఆందోళన అవసరం లేదు**

పాము కాటుకు గురైనప్పుడు ఆందోళనకు గురి కావద్దు. ఇది గుండెపోటుకు దారి తీస్తుంది. ప్రాథమిక చర్యగా కాటు వేసిన ప్రదేశం పై భాగంలో కట్టు కట్టాలి. ఆ వెంటనే చికిత్స కోసం వెళ్లాలి. పాము కాటుకు గురైన వారు ఆసుపత్రికి వెళ్లి స్పష్టంగా చెప్తే దానికి సంబంధించిన చికిత్స చేస్తారు. అక్కడ యాంటీ స్నేక్ వీనం ఇంజక్షన్లు అందుబాటులో ఉంటాయి. రక్తం గడ్డ కట్టే అవకాశం ఉంటే దానికి ఈ ఇంజక్షన్ పని చేస్తుంది. గుండెపోటు రాకుండా ఈ మందు ఉపకరిస్తుంది.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

సాధ్యమైనంత వరకు పాములు, విష కీటకాల బారిన పడకుండా ఉండాలి. రాత్రి పూట పొలాలకు వెళ్లే వారు కర్ర, టార్చ్‌లైటు తీసుకెళ్లాలి. కప్పలు, ఎలుకలు ఉన్న చోట పాములు సంచరిస్తుంటాయి. ఇంటి ఆవరణలో కంప చెట్లు, పిచ్చి మొక్కలు, రంధ్రాలు, నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తగా చూసుకోవాలి. ఇళ్లలో ఎలుకలు ఉంటే పాములు వస్తాయి. చిన్నారులు రాళ్లు, చెట్ల పొదల వైపు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి. రాత్రి పూట పొలాలకు వెళ్లే వారు సాధ్యమైనంత వరకు పొడవాటి బూట్లు ధరించడం ఎంతో మంచిది.

**నాటువైద్యాన్ని ఆశ్రయించొద్దు**

గ్రామీణ ప్రాంతాల్లో మూఢ నమ్మకాలు ఎక్కువ. దీంతో కొంత మంది బాధితులు వైద్యులను సంప్రదించకుండా మంత్రగాళ్లను, నాటు వైద్యులను ఆశ్రయిస్తుంటారు. విషసర్పం కాటేసినప్పుడు ఆసుపత్రికి తీసుకెళ్లకుండా నాటు వైద్యుడిని ఆశ్రయిస్తే ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంది. విషం లేని పాములు కాటుకు గురైన వారు ప్రాణాలతో బయట పడితే మంత్రగాళ్ల మహిమ అని పలువురు నమ్ముతుంటారు. ఇదే బాధితుల పాలిట ముప్పుగా మారుతుంది. సకాలంలో వైద్యం అందక ఎంతో మంది మృత్యువాత పడుతుంటారు. విషం లేని పాములు కాటుకు గురైన వారు ప్రాణాలతో బయట పడితే మంత్రగాళ్ల మహిమ అని పలువురు నమ్ముతుంటారు. ఇదే బాధితుల పాలిట ముప్పుగా మారుతుంది. సకాలంలో వైద్యం అందక ఎంతో మంది మృత్యువాత పడుతుంటారు.
మూఢ నమ్మకాలతో ప్రాణాపాయం– డాక్టర్ గుగులోత్ రవి మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి
పాముకాటుకు గురైన వ్యక్తులను నేరుగా ఆసుపత్రులకు తరలించాలి. మూఢ నమ్మకాలతో ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దు. సమీపంలోని పీహెచ్‌సీలతో పాటు జిల్లా ప్రధాన ఆసుపత్రిలో పాము కాటుకు సంబంధించిన ఇంజక్షన్లు అందుబాటులో ఉటాయి. వర్షాకాలంలో పాముల బెడద ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా వ్యవసాయ పనుల చేసే సమయంలో రైతులు, కూలీలు అప్రమత్తంగా ఉండాలి.

## సంగారెడ్డి జిల్లాలో తెలంగాణ వినియోగదారుల ఫోరమ్ ని బలోపేతం చేస్తాం

**కల్తీని అరికట్టడంలో తెలంగాణ వినియోగదారుల ఫోరమ్ ముందంజ**

**మండల స్థాయి నుంచి టిసిఎఫ్ కమిటీ లు ఏర్పాటు చేస్తాము**

**తెలంగాణ వినియోగదారుల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు రుద్రారం శంకర్**




అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
తెలంగాణ వినియోగదారుల ఫోరం సంగారెడ్డి జిల్లా కమిటీ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు రుద్రారం శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రుద్రారం శంకర్ మాట్లాడుతూ. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించనట్టు ఆయన తెలిపారు. జిల్లాలో నూతన సభ్యత్వం మరియు మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీలను వేయుట గురించి చర్చించడం జరిగిందన్నారు. జిల్లాలో తెలంగాణ వినియోగదారుల ఫోరంను బలోపేతం చేయడానికి, అవినీతి అక్రమాలకు పాల్పడకుండా వినియోగదారులకు అందుబాటులో ఉండి కల్తీ ని అరికట్టడంలో ముందడడానికి టిసిఎఫ్ ఎల్లవేళలా ఉండి, ప్రజలకు చేయూతనివ్వడంలో ముందుంతుంటుందని అన్నారు. వినియోగదారుల కు ఎలాంటి ఇబ్బందులు ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి లేదా డైరెక్టర్ గా మా టిసిఎఫ్ సంఘం కు, పేపర్ పైన కల్తీ, అవినీతి అక్రమాలకు పాలుడుతున్న వారిపై, కన్స్యూమర్ కోర్టులో కేసు వేయడానికి ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డి. అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు జీ.దశరత్, ఏ.టి రాజారావు, కార్యదర్శి ఎం.లింగం, కోశాధికారి ఎం.జంగయ్య , మెదక్ జిల్లా అధ్యక్షులు పి.రామయ్య మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు రవీందర్, విష్ణు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వేల కోట్ల సర్కారీ భూములు హాంఫట్, గోపాల

**బాలాపూర్ సరూర్నగర్ రాజేంద్రనగర్ గండిపేట్ మండలాల్లో లో సర్కారీ భూములు కబ్జా**

**సర్కారీ భూములను అక్రమించిన వారిని వెంటనే శిక్షించాలి గుడ్ల శ్రీనివాస్ మహారాజ్**



అక్షర విజేత మహేశ్వరం
మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ %a% సరూర్ నాగర్ మండలాల్లో ఉన్నా దొంగల పేర్లు బయట పెట్టండి నిర్భయంగా నిజాలు బయట పెట్టిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్,కి ధన్యవాదాలు బడంగ్ పేట్ దావూద్ ఖాన్ గూడ సర్వే నెంబర్ 02 భూ బాధితులు మాదిగోల తరుపున జై భీములు
సర్వే నెంబర్ 02 దావూద్ ఖాన్ గూడ భూముల పైన విచారణ జరిపించాలని కోరుతున్నాము దొంగ కబ్జా దారులు కబ్జా చేసి కట్టిన భవనలు కూల్చి నిరుపేద భూ బాధితులు దళితులు మాదిగోలకు ఇవ్వాలిసిందిగా వెడుకుంటున్నాము రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సార్ ని

Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNE HITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state . Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 ,